నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 18-1-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:126 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

కంగా రెరుగని సౌరవ్
గంగూలీ పైననున్న గారముతోడన్
బెంగాలు క్రికెటు భక్తులు
బంగారపు బ్యాటు నిడిరి బహుమానముతోన్ !!

(18-1-2009 గంగూలీ కి బంగారు బ్యాట్ బహూకరింపబడిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

అధికారంలెవరికైన
అవినీతికి రామ రక్ష
దిగగానే తరుము కదా
దాని మీద పడే శిక్ష
ఆధునిక రాజకీయ
ఆటలో ఇది భాగం
ఏదికాదు శాశ్వతం
ఎవరికైనా వైభోగం



-వేల్పుల నారాయణ
9440433475

2024 క్రీడలు, సాహస పురస్కారాలను ప్రదానం చేసిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, జనవరి 17:ఈ రోజు (2025 జనవరి 17న) రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 2024 ఏడాదికిగాను క్రీడలు సాహస అవార్డులను ప్రదానం చేశారు.

ఈ అవార్డుల్లో మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డులు, ద్రోణాచార్య అవార్డులు, అర్జున అవార్డులు, జాతీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రోఫీతోపాటు తెన్‌జింగ్ నోర్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డులు- 2023 కూడా ఉన్నాయి.

రేపు గ్రూప్-2 ప్రాథమిక కీ విడుదల : టీజీపీఎస్సీ

హైదరాబాద్, జనవరి 17: గ్రూప్-2 రిక్రూట్‌మెంట్ విషయంలో టీజీపీఎస్సీ కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ నెల 18వ తేదీన గ్రూప్-2 రాత పరీక్షల ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు ప్రకటించారు. ఈ నెల 18 నుంచి 22 వరకు అభ్యర్థుల లాగిన్‌లో ప్రాథమిక కీ అందుబాటులో ఉంటుందన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే అభ్యంతరాలను తెలపాలని సూచించారు.

ప్రాథమిక కీ రేపట్నుంచి 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని అధికారులు తెలిపారు. ఇక అభ్యంతరాలను కేవలం ఆంగ్ల భాషలోనే తెలపాలని అధికారులు సూచించారు.

స్కిల్ వర్సిటీకి.. ఐటీఈ ప్రోత్సాహం

-స్కిల్స్ ట్రెయినింగ్‌కు సింగపూర్ పాత్యాంశాలు
-సింగపూర్‌తో ఒప్పందం చేసుకున్న తెలంగాణ
-పలు అంశాలపై సీఎం రేవంత్ బృందం చర్చలు
-సింగపూర్‌లో టెక్నికల్ వర్సిటీ సందర్శన
-నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణకు సన్నాహాలు
-యూనివర్సిటీతో ఒప్పంద పత్రంపై సంతకాలు
-ఆ దేశ విదేశాంగ మంత్రితోనూ రేవంత్ బృందం భేటీ
-విస్తృత సహకారం, దీర్ఘకాలిక భాగస్వామ్యంపై సహకారం
-సీఎం రేవంత్ విజ్ఞప్తికి అంగీకరించిన సింగపూర్ మంత్రి

హైదరాబాద్, జనవరి 17:తెలంగాణ రైజింగ్ ప్రధాన ఎజెండాగా సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ బృందం పర్యటిస్తోంది. ఈ టూర్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కలిసి సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సీఎం రేవంత్ సందర్శించారు. సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20కి పైగా విభిన్న డొమైన్‌ల వనితీరును ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం పరిశీలించింది. ఆయా రంగాల్లో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో రేవంత్ సంభాషించారు.

కుదిరిన కీలక ఒప్పందం..

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ సమక్షంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఈరోజు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ..

సింగపూర్ ఐటీఈ.. పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. వరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వందఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది.

అక్కడి పాత్యాంశాలు తెలంగాణలో..

పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యుంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయూతో సింగపూర్ ఐటీఈ పాత్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఐటీఈ సింగపూర్ అకడమిక్, అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్విందర్ సింగ్ , ఐటీఈ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించనుంది.

సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం రేవంత్ భేటీ

అంతకు ముందు సీఎం రేవంత్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కూడిన బృందం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియాన్ బాలకృష్ణన్‌తో విస్తృత చర్చలు జరిపింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇంధనం, స్థిరమైన హరిత ఇంధనం, నీటి నిర్వహణ, నదుల పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఐటీ పార్కులు తదితర అంశాల్లో విస్తృత సహకారం, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను అందివ్వాలని రేవంత్ బృందం కోరింది.. దీనికి సింగపూర్ విదేశాంగ మంత్రి సానుకూలంగా స్పందించారు.

తప్పుడు ప్రచారం నమ్మొద్దు.. మంత్రి పొన్నం

-పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు
-ఇప్పటికే 90లక్షల రేషన్ కార్డులు
-జనవరి 26నుండి కొత్త కార్డులు
-త్వరలో కొత్తమండలంగా ఇందుర్తి

కరీంనగర్, జనవరి 17:కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతోందని, ఈ సర్వేతో పాత రేషన్ కార్డులు తొలగిపోతాయన్న తప్పుడు ప్రచారం జరుగుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి లో మంత్రి పొన్నం ప్రభాకర్ విూడియా సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హత ఉండి రేషన్ కార్డులు లేని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం సూచించారు.

జనవరి 26 నుంచి రేషన్‌కార్డులు..

'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతోంది. గత పదేళ్లుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుంది' అని మంత్రి తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని, రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చునని చెప్పారు.

త్వరలో కొత్తమండలంగా ఇందుర్తి..'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మొద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా రూ.12 వేలు ఇస్తున్నాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తున్నాం. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం ఏర్పడుతుంది' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం

చిమ్మపూడి ఫౌండేషన్
వారి సంయుక్త ఆధ్వర్యంలో

యువ భువన విజయం

సాహిత్య సంగీత రూపకం

పాత్రధారులందరూ విద్యార్థినులే

తేది : 19-01-2025, ఆదివారం సా॥ 6-00 గం॥లకు
సభాస్థలి : యన్.టి.ఆర్. కళామందిరం, తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్.

ముఖ్య అతిథి : శ్రీమతి సురభి వాణీదేవి, సభ్యులు, తెలంగాణ శాసనమండలి
అధ్యక్షులు : డా॥ కె.వి. రమణాచారి, అధ్యక్షులు, శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం
విశిష్ట అతిథి : డా॥ వెలుదండ నిత్యానందరావు, ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం
ఆత్మీయ అతిథులు : డా॥ పోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త
డా॥ మరుమాముల దత్తాత్రేయశర్మ, ప్రముఖ సాహితీవేత్త

చిమ్మపూడి శ్రీరామమూర్తి
అధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్

టి. ఉదయపర్లు
గౌరవ కార్యదర్శి

అందరూ ఆహ్వానితులే

సాంస్కృతిక కార్యక్రమం :
యువ భువన విజయం
(సాహిత్య సంగీత రూపకం)

ఇందు పాల్గొనువారు :

పాత్ర	పాత్రధారి
1. శ్రీకృష్ణదేవరాయలు	: నిత్యశ్రీ గోవిందు, 11వ తరగతి
2. మహామంత్రి తిమ్మరుసు	: ఋగ్వేదం కృష్ణశ్రీ, బి.టెక్ - 1
3. అల్లసాని పెద్దన	: ఋగ్వేదం పద్మశ్రీ, బి.టెక్ (ఉద్యోగ ప్రశిక్షణ)
4. నంది తిమ్మన	: ప్రమద్వర జక్కు, బి.టెక్ ఫైనల్
5. ధూర్జటి	: పావని జనమంచి, ఫిజియోథెరపీ
6. పింగళి సూరన	: వి.వి. నాగసింధు, ఇంటర్ - 1
7. రామరాజ భూషణుడు (భట్టుమూర్తి)	: వేద శివాని లక్కోజు, 9వ తరగతి
8. మాదయగారి మల్లన	: శరణ్యాక్షిత చెన్నుబొట్ల, 9వ తరగతి
9. అయ్యలరాజు రామభద్రుడు	: దివ్యాంశి బొమ్మకంటి, 9వ తరగతి
10. తెనాలి రామకృష్ణ	: రంగా భవ్యకృతి, ఇంటర్ - 1
11. మొల్లమాంబ	: కొలనుపాక రాఘవీరావు, ఇంటర్ - 1
12. ప్రగడరాజు నరసరాజు	: దివాకర్ల వేద సంహిత, ఇంటర్ - 1
13. ప్రయోక్త	: దుబ్బిళ్ల శ్రీవల్లి, ఇంటర్ - 1
14. భటుడు	: యర్రబల్లి లక్ష్మీవారిజ, 8వ తరగతి

31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు..!

న్యూఢిల్లీ, జనవరి 17:పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు.

ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పద్దు ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పిస్తారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ నాలుగో తేదీన ముగుస్తాయి.

తొలి విడత సమావేశాలు ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ, మలి విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ కొనసాగుతాయి.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు భారీ ఆర్థిక ప్యాకేజ్ .. ప్రధాని మోదీకి చంద్రబాబు ధన్యవాదాలు..

అమరావతి, జనవరి 17: విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

"ఇది ఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయం. విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదు. విశాఖ ఉక్కుకు ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్ర ప్రజలకు ఇకపై అన్నీ మంచి రోజులే. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు" అని చంద్రబాబు అన్నారు.

రామ్మోహన్ నాయుడు హర్షం

కేంద్ర ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పరిశ్రమ అభివృద్ధి కోసం రూ.11,440 కోట్లు కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.

టెక్ విద్యార్థినిపై అత్యాచారం.. నిందితుడి అరెస్ట్

రంగారెడ్డి జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ప్రైవేటు హాస్టల్‌లో బీటెక్ విద్యార్థినిపై ఓ యువకుడు అత్యాచారం చేసిన సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని ఇబ్రహీంపట్నంలో ఓ ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె మంగల్‌పల్లిలో ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉండి చదువు కొనసాగిస్తోంది. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పై అంతస్థులో వనతి గృహం నిర్వహించడంతో గ్రౌండ్ ఫ్లోర్‌లో స్థిరాస్తి ఆఫీస్ ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులలో ఒకరి జన్మదిన వేడుకలు జరిగాయి. సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి వద్ద నల్లగొండ జిల్లాకు చెందిన అజిత్(22) కారు డ్రైవర్‌గా పని చేశాడు. జన్మదిన వేడుకలలో పాల్గొన్న అజిత్ ప్రైవేట్ హాస్టల్ రూమ్‌లో వెళ్లి విద్యార్థినిపై అత్యాచారం చేస్తుండగా కేకలు వేసింది. పక్క గదిలోని విద్యార్థులు గడియ పెట్టి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు.. మంత్రి సీతక్క

-ఏజెన్సీలో గిరిజనేతరుల సమస్యలను పట్టించుకోండి : ఎమ్మెల్యే అనిల్ జాదవ్..
-పట్టణ ప్రాంతాల్లో భూమిలేని కూలీలకు న్యాయం చేయండి : పాయల్ శంకర్
-ఉమ్మడి జిల్లా ప్రణాళిక సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజర్

ఆదిలాబాద్, జనవరి 17:అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. నాలుగు సంక్షేమ పథకాలను పకడ్బందీగా, పారదర్శకంగా ఈనెల 26 నుండి అమలు చేస్తామన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అభివృద్ధి ప్రణాళిక- కార్యాచరణ సమావేశం జరిగింది. అదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రేషన్ కార్డు లేని పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందిస్తున్నామని, భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతలుగా రూ.12 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో జాబితాలను ప్రదర్శించి, పేదలకు పథకాలు అందిస్తామని, అభివృద్ధిలో రాజకీయాలు ఉండే ప్రసక్తే లేదన్నారు.

ఏజెన్సీలో గిరిజనేతరులకు ఇండ్లు మంజూరు చేయండి : ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీలో గిరిజనేతరులకు సాగు చేస్తున్న భూములకు రైతుబంధు పథకంతో పాటు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను కలిపి రేషన్ కార్డులు ఇచ్చారని, ఇప్పుడు పెద్ద కుటుంబాలు చిన్న కుటుంబాలుగా విడిపోయినందున వారందరికీ రేషన్ కార్డులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వర్షాకాలంలో బోథ్ నియోజవర్గ పరిస్థితి దయనీయంగా ఉంటుందని, రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు.

పట్టణ ప్రాంతాల్లో కూలీలను పట్టించుకోండి : ఎమ్మెల్యే పాయల్ శంకర్

భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయడం పట్ల ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే పట్టణ ప్రాంతాల్లో కూలీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఇండ్ల స్థలాలు లేని పేదల గురించి కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. రాజకీయ జోక్యం ఉంటే పేదలకు న్యాయం జరగదని మంత్రి సీతక్క అన్నారు. గ్రామస్థాయిలో ఇప్పటికే రాజకీయాలు మొదలయ్యాయని ఈ విషయంలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఎమ్మెల్యేలు రామారావు పటేల్, మహేశ్వర్ రెడ్డి, వెడమ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విట్టల్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ తో పాటు సిర్పూర్ టి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు హాజరుకాలేదు.

రష్యా తరుపున యుద్ధంలో పోరాడి 12 మంది భారతీయులు మృతి.. 16 మంది మిస్సింగ్

న్యూఢిల్లీ, జనవరి 17:ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరుపున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరుపున ఫైట్ చేసిన కేరళకు చెందిన బినిల్ బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.కాగా, తాజా మరణాల నేపథ్యం లో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరుపున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది.

విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126 మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పని చేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు.

మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయ పౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలి ఉన్నట్లు చెప్పారు.

అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియ డం లేదని అన్నారు. వారు తప్పిపో యినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయు లను రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

ఉపగ్రహ అనుసంధాన ప్రయోగ విజయంతో ఇస్రో మరో ఘనత

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, ఇస్రో) ఘనమైన కిరీటంలో మరో కలికితురాయి చేరి మురిసింది. భవ్య భారతం మరో చారిత్రక అంతరిక్ష విజయం సగర్వంగా స్వంతం చేసుకుంది. 2024 ముగుస్తున్న శుభ గడియల్లో ఇస్రో ప్రయోగించిన 99వ పిఎస్ఎల్వి-సి60 మానవరహిత అంతరిక్ష ఉపగ్రహాల అనుసంధాన (స్పేస్ డాకింగ్ ఎక్సపరిమెంట్ మిషన్, స్పెడెక్స్) మిషన్‌ను 07 డిసెంబఱర్ 2024న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించగా 16 జనవరి 2025 వేకువ జామున అనుసంధాన లక్ష్యాన్ని ఛేదించడంలో విజయం సాధించిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన 4వ దేశంగా చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తున్నది. ఈ అంతరిక్ష ఉపగ్రహ అనుసంధాన ప్రక్రియ విజయవంతం కావడంతో రానున్న రోజుల్లో ఇస్రో చేపట్టబోయే భారీ అంతరిక్ష యాత్రలకు కీలక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టనున్నది. స్పెడెక్స్ మిషన్ ద్వారా ఒక్కొక్కటి 220 కేజీల బరువు కలిగిన రెండు స్పేస్‌క్రాఫ్ట్స్ లేదా వ్యోమనౌకలను పిఎస్ఎల్వి రాకెట్ సహాయంతో భూమికి 475 కిమీ దూరంలో ఒకే కక్ష్యలో ఒక్కొక్క దానికి 15 కిమీ దూరం ఉండే విధంగా ప్రవేశపెట్టారు. ఈ రెండు స్పేస్‌క్రాఫ్టుల్లో ఒక దానిని 'టార్గెట్' అని, రెండవ దానిని 'చేజర్' అని పిలుస్తారు. ఈ రెండు వ్యోమనౌకలు 16 జనవరి 2025 ఉదయ వేళ వేగ నియంత్రణతో పరస్పరం దగ్గరకు తీసుకువచ్చి అనుసంధానం కావడంతో ఛేజర్ నెమ్మదిగా టార్గెట్‌కు చేరువై రెండు ఉపగ్రహాలు అనుసంధాన ప్రక్రియ పూర్తి కావడంతో స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం అయినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు సగర్వంగా ప్రకటించారు.

విజయవంతమైన స్పెడెక్స్ ప్రయోగ ప్రధాన ప్రయోజనాలు:

స్పేస్‌క్రాఫ్టుల అనుసంధాన ప్రక్రియ టెక్నాలజీ పునాదిగా రానున్న రోజుల్లో అనేక అత్యాధునిక అంతరిక్ష సవాళ్లను అధిగమించడానికి మార్గం సుగమం అయినట్లు వివరిస్తున్నారు. స్పెడెక్స్ ప్రయోగాలతో ఉపగ్రహాల రిపేరింగ్ లేదా సర్వీసింగ్, 2035 నాటికి అంతరిక్షంలో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు, చంద్ర మండల సాంపిల్స్ తీసుకురావడం, ఒక ఉపగ్రహం లేదా వ్యోమనౌక నుంచి మరో దానికి మెటీరియల్ బదిలీ చేయడం, ఒక స్పేస్‌క్రాఫ్ట్ నుంచి మరో స్పేస్‌క్రాఫ్ట్‌లోకి మానవుల బదిలీ, విద్యుత్ శక్తి బదిలీ, చంద్ర మండలంపై ప్రయోగాలను ముమ్మరంగా చేయడం, వ్యోమనౌకలకు ఇంధనం అందించడం, వ్యోమనౌకల జీవితకాలాలను పెంచడం, బహురాకెట్ల ప్రయోగాలను సులభంగా చేయడం, మేక్రోగ్రావిటీలో భారీ మౌళిక వనరులను అసెంబ్లింగ్ చేయడం, ప్రైవేట్ భాగస్వామ్యాలతో అంతరిక్ష ప్రయోగాలకు ఊపిరులూదడం లాంటి అత్యాధునిక అంతరిక్ష ప్రయోగాలకు ప్రయోజనాలు చేకూరనుంది.

2024లో ఇస్రో సాధించిన ఘన విజయాలు:

2023లో "చంద్రయాన్-3" ప్రయోగంతో ఎవరూ ప్రయత్నించని చంద్ర మండల దక్షిణ ధృవంపై వ్యోమనౌక కాలుమోపడంతో ఆ ఘనత సాధించిన నాలుగవ దేశంగా కీర్తిని గడించడం చూసాం, హర్షాతిరేకాలు వ్యక్తం చేసాం. అదే ఊపులో 2024సో ఇస్రో చేసిన అంతరిక్ష ప్రయోగాల్లో అంతర్జాతీయ అంతరిక్ష ప్రయోగాల యాత్రలో భారతం తన స్థానాన్ని పదిలపరుచుకోవడం సంతోషదాయకం. 2024లో ఇస్రో ప్రయోగించిన ముఖ్య ప్రయోగాల్లో ఎక్స్-రే అధ్యయన పిఎస్ఎల్వి-సి58, సౌర అధ్యయనానికి ఉద్దేశించిన ఆదిత్య-ఎల్1 హారంలో ఆర్బిట్, అత్యాధునిక వాతావరణ అంచనాకు ప్రయోగించిన జిఎస్ఎల్వి-ఎఫ్14/ ఇన్సాట్-3డిఎన్, విపత్తు/ పర్యావరణ నిర్వహణకు ఈఓఎస్-08, సమాచార వితరణకు జిఎస్ఏటి-ఎన్2లతో పాటు ఏడాది చివరన విజయవంతంగా ప్రయోగించిన 99వ ఇస్రో ప్రయోగం "స్పెడెక్స్" ఉపగ్రహ అనుసంధాన ప్రయోగాలు భారత అంతరిక్ష పరిశోధనలకు మచ్చుతునకలుగా నిలుస్తున్నాయి. 2025 జనవరి చివర వారంలో ఇస్రో ప్రయోగించనున్న 100వ జిఎస్ఎల్విఎంకె-2 రాకెట్ మన ఇస్రో విజయ ప్రస్థానాన్ని కొనసాగించనుంది.

2028లో తొలి వీనస్ మిషన్ చేపట్టేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తున్నది. 2027లో నిర్వహించనున్న మరో చంద్రయాన్-4 ప్రోగ్రామ్ ద్వారా చంద్ర మండలంపై సాంపుల్స్ సేకరించి మరో ఉపగ్రహ అనుసంధానంతో వాటిని తీసుకురానున్నారు.

భారత అంతరిక్ష చరిత్రలో మరో వినూత్న అధ్యాయానికి తెర లేపిన ఇస్రో రానున్న రోజుల్లో పలు అత్యాధునిక సాంకేతిక కలిగిన ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ దేశాలను అబ్బుర పరచాలని, 2035 నాటికి మనదైన భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నేటి డాకింగ్ ప్రయోగాలతో రేపటి అంతరిక్ష యాత్ర కొత్తపుంతలు తొక్కాలని కోరుకుందాం. స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం కావడంలో అహర్నిషలు కృషి చేసిన శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారుల క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా కావాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

హన్మకొండ, జనవరి 17:(నేటినిజం ప్రతినిధి)హన్మకొండ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారులు క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఈ పోలీస్ క్రీడల్లో తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగురవేయడగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్‌కు అందజేసారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఎర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో , వాలీబాల్ క్రీడలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన మూడు జోన్లతో పాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు పోటీ పడుతారని. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరిచారో ముఖ్యమని. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో డి సి పి లు రవీందర్,రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, జనగామ ఏఎస్‌పి పండరీ చేతన్ నితిన్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్నారు.

ఆత్మనిర్భర భారత్.. నావికా దళానికి మధ్య శ్రేణి క్షిపణుల కోసం బీడీఎల్ తో రక్షణ శాఖ ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 17:భారత నావికా దళానికి ఉపరితలం నుంచి వాయుమార్గంలోకి ప్రయోగించగల మధ్య శ్రేణి క్షిపణులను (ఎంఆర్ ఎస్ఏఎం) సరఫరా చేయడం కోసం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) తో రక్షణ మంత్రిత్వ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. దీని విలువ దాదాపు రూ. 2,960 కోట్లు. రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో ఢిల్లీలో రక్షణ మంత్రిత్వ శాఖ, బీడీఎల్ అధికారులు ఒప్పందంపై గురువారం సంతకం చేశారు.

ఎంఆర్ఎస్ఏఎం వ్యవస్థ ప్రామాణికంగా ఉండి కచ్చితంగా సరిపోవడంతోపాటు దీనిని వివిధ భారత నావికా దళ నౌకలపై నిలుపుతారు. భవిష్యత్తులో సమకూర్చుకోవాలని భావిస్తున్న అనేక నావికాదళ వేదికలపై దీనిని అమర్చాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దేశ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడానికీ, అధునాతన సైనిక సాంకేతికతను దేశీయంగా రూపొందించడానికీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ ఒప్పందం సూచిస్తుంది.

'ఆత్మనిర్భర భారత్'కు ప్రాధాన్య మిస్తూ.. కొనుగోలు (భారతీయ)' విభాగం కింద అధిక శాతం దేశీయ తయారీకి ప్రాధాన్యమిస్తూ బీడీఎల్ ఈ క్షిపణులను సరఫరా చేస్తుంది. వివిధ ఎంఎన్ఎంఈలు సహా రక్షణ రంగంలో ఈ ఒప్పందం ద్వారా దాదాపు 3.5 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుంది.

'మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం' ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 17:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ఇస్రో మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం (టీఎల్పీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

ఇస్రోకు చెందిన తదుపరి తరం వాహక నౌకల ప్రయోగం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను శ్రీహరికోటలో కృపలించడానికీ, అలాగే శ్రీహరికోటలోని రెండో ప్రయోగ కేంద్రానికి అదనపు వేదికగా ఈ మూడో రాకెట్ ప్రయోగ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. భవిష్యత్తులో భారత మానవ అంతరిక్ష యాత్రల ప్రయోగ సామర్థ్యాన్ని కూడా ఇది మెరుగుపరుస్తుంది. ఇది జాతీయ ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్టు.

అమలు వ్యూహం, లక్ష్యాలు:

సార్వత్రిక వైనదిగానూ... ఎస్ఎస్ఎల్వీకి మాత్రమే కాకుండా సెమీ క్రయోజనిక్ దశతో ఎల్వీఎం-3 వాహనాలకూ, అలాగే ఉన్నతీకరించిన ఎస్ఎస్ఎల్వీ ఆకృతులకూ అనుకూలమైనదిగానూ మూడో ప్రయోగ కేంద్రాన్ని రూపొందించారు. గత ప్రయోగకేంద్రాల ఏర్పాటులో ఇస్రో అనుభవాన్ని సంపూర్ణంగా ఉపయోగించుకునేలా గరిష్ఠ పారిశ్రామిక భాగస్వామ్యంతోపాటు ప్రస్తుత ప్రయోగ సముదాయాల్లోని సదుపాయాలను కొత్త కేంద్రంతో సాధ్యమైనంతగా పంచుకోవడం ద్వారా ఇది సాధ్యమవుతుంది.

నాలుగేళ్లలో మూడో ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కొత్త రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటు, సంబంధిత సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన మొత్తం నిధులు రూ. 3984.86 కోట్లు.

ప్రయోగాల సంఖ్యను పెంచడం, అలాగే మానవ అంతరిక్ష యాత్రలు - అన్వేషణ కార్యక్రమాలను చేపట్టడంలో దేశ సమర్థతను పెంచడం ద్వారా ఈ ప్రాజెక్టు భారత అంతరిక్ష రంగానికి ఊతమిస్తుంది.

ప్రస్తుతానికి భారత అంతరిక్ష రవాణా వ్యవస్థలు పూర్తిగా మొదటి, రెండో ప్రయోగ కేంద్రాలు రెండింటపైనే ఆధారపడి ఉన్నాయి. 30 ఏళ్ల క్రితం పీఎస్ఎల్వీ కోసం మొదటి ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అది పీఎస్ఎల్వీ, ఎస్ఎస్ఎల్వీ ప్రయోగాలకు సహాయపడుతూ వస్తోంది. రెండో ప్రయోగ కేంద్రాన్ని ప్రధానంగా జీఎస్ఎల్వీ, ఎల్వీఎం-3 కోసం ఏర్పాటు చేశారు. ఇది పీఎస్ఎల్వీకి అత్యవసర సమయాల్లో ఉపయోగపడుతుంది. రెండో ప్రయోగ కేంద్రం దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తోంది. చంద్రయాన్-3 మిషన్ సహా పలు జాతీయ కార్యక్రమాలతోపాటు.. వాణిజ్య మిషన్లను చేపట్టగలిగేలా పీఎస్ఎల్వీ/ఎల్వీఎం-3 మిషన్ల ప్రయోగ సామర్థ్యాన్ని ఇది పెంపొందించింది. గగన్ యాన్ మిషన్ల కోసం మానవ సహిత ఎల్వీఎం-3ని ప్రయోగించగల ని

అమృత కాలమైన ఈ సమయంలో భారత అంతరిక్ష దార్శనికత మరింతగా విస్తరించింది. అందులో భాగంగా 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్), 2040 నాటికి భారత వ్యోమగాముల బృందం చంద్రుడిపై దిగడం సాధ్యపడాలంటే సరికొత్త చోదక వ్యవస్థలతో కూడిన అధునాతన భారీ ప్రయోగ వాహక నౌకలు అవసరం. ప్రస్తుత ప్రయోగ కేంద్రాలు ఆ అవసరాన్ని తీర్చలేవు. తదుపరి తరం భారీ వాహక నౌకల అవసరాలను తీర్చేలా, అలాగే రెండో ప్రయోగ కేంద్రానికి అదనంగా మూడో ప్రయోగ కేంద్రాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయడం అత్యావశ్యకం. తద్వారా మరో 25 నుంచి 30 ఏళ్ల పాటు మారుతున్న అంతరిక్ష రవాణా అవసరాలను తీర్చవచ్చు.

అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేయాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్.

హన్మకొండ, జనవరి 17:(నేటినిజం ప్రతినిధి)ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో షెడ్యూల్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని మండలాలు, షెడ్యూల్ కులాల జనాభా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, దళిత బంధు, ఎస్సీ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ హాస్టల్స్, బెస్ట్ ఆవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు అందించే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తదితర అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆయా పథకాల అమలు తీరుతెన్నుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. సబ్సిడీ రుణాలు సకాలంలో అందకపోవడం వలన షెడ్యూల్ కులాల లబ్ధిదారుల సిబిల్ స్కోర్ తగ్గిపోవడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు సబ్సిడీ రుణాలు సకాలంలో అందే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని ఎంతమంది రైతులు జిల్లాలో సద్వినియోగం చేసుకుంటున్నారనే వివరాల జాబితాను తమకు సమర్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలన్నారు. ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనలో కూడా షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. షెడ్యూల్డ్ కులాలలో ఔత్సహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అధికారులు ప్రోత్సహించాల న్నారు. పేద దళితులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. న్యాయవిద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాలకు చెందినవారికి ప్రభుత్వ సహాయం అందుతున్న విషయాన్ని పబ్లిసిటీ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు భూ, ఎస్సీ ఎస్టీ కేసుల, తదితర ఫిర్యాదులను జాతీయ ఎస్సీ కమిషన్ స్వీకరిస్తుందన్నారు. న్యాయపరమైన విశేష అధికారాలు జాతీయ ఎస్సీ కమిషన్ కు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా సేవలందించే జాతీయ ఎస్సీ కమిషన్ లో తెలంగాణ నుంచి వడ్డేపల్లి రామచందర్ నియమితులు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను అర్హులైన షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల రీసెర్చ్ అధికారి వరప్రసాద్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఏసీపీలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించాల్సిన పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనేది వివిధ శాఖల అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాలకు ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకు జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. సంక్షేమ పథకాలు, కేంద్రం నుండి వచ్చే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, తదితర అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలో బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ ల్యాండ్ వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నా, సాదా బైనామా ద్వారా వేరే వ్యక్తులు చేయించుకున్నా అది చట్టబద్ధత కాదన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులే అసలైన హక్కుదారులు అని అన్నారు. ఇదే విషయాన్ని పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025ను ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 17:భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025ను శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధానమంత్రి శ్రీ మోదీ ప్రారంభిస్తారు. ఈ రంగానికి సంబంధించి దేశంలో ఇదే అతిపెద్ద ప్రదర్శన.

శుక్రవారం నుంచి ఈనెల 22 వరకు మూడు ప్రత్యేక వేదికల్లో ఈ ప్రదర్శన జరుగుతుంది. భారత్ మండపంతోపాటు ఢిల్లీలోని యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్ పో సెంటర్-మార్ట్ వీటికి వేదికలవుతున్నాయి. ఇందులో 9 ఏకకాల ప్రదర్శనలు, 20కి పైగా సదస్సులు జరుగుతాయి. పలు స్టాళ్లను ఏర్పాటు చేస్తారు. వీటితోపాటు సంబంధిత రంగంలో ప్రాంతీయ స్థాయుల్లోనూ సహకారం దిశగా రవాణా రంగంలో తమ విధానాలు, కార్యక్రమాల వివరాలను ప్రదర్శించడం కోసం రాష్ట్రాలు నిర్వహించే సదస్సులు కూడా ఇందులో ఉంటాయి.

మొత్తం రవాణా రంగ వ్యవస్థలను ఒకే గొడుగు కిందికి తేవడం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025 లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల నుంచి ప్రదర్శకులు, సందర్శకులు భాగస్వాములవుతున్న ఈ ఏడాది ప్రదర్శన అంతర్జాతీయ ప్రాధాన్యంపై ప్రత్యేకంగా దృష్టి నిలుపుతుంది. ఇది సంబంధిత రంగం నేతృత్వంలో, ప్రభుత్వ సహకారంతో నిర్వహించే కార్యక్రమం. ఈ రంగంలోని ముఖ్య విభాగాలు, భాగస్వామ్య సంస్థల సంయుక్త సహకారంతో భారత ఇంజినీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి దీనిని సమన్వయం చేస్తుంది.

యువ సాధికారత దిశగా ముమ్ముందుకు... క్యూఎస్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ సూచీ వాస్తవాలను వెల్లడించింది: ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 17:క్యూఎస్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ సూచీలో కెనడా, జర్మనీల కన్నా ముందంజలో నిలిచి రెండో ర్యాంకును భారత్ సొంతం చేసుకోవడంపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తంచేశారు. "ఇదెంతో ఉత్సాహాన్నిచ్చే అంశం. దశాబ్ద కాలంగా యువతను నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా వారిని శక్తిమంతులుగా మలచడానికి మా ప్రభుత్వం కృషిచేసింది. ఫలితంగా వారు స్వావలంబన సాధించి సంపదను సృష్టించేలా ఎదిగారు" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. శ్రేయస్సు, యువత సాధికారత దిశగా మనం మరింతగా ముందుకు సాగుతున్న తరుణంలో క్యూఎస్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ సూచీ వెల్లడించిన అంశాలు ఎంతో విలువైనవని ప్రధానమంత్రి శ్రీ మోదీ పేర్కొన్నారు. క్యూఎస్ క్వాక్వరెల్లి సైమండ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో శ్రీ నుజియో క్వాక్వరెల్లి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చేసిన ఓ పోస్టుపై స్పందిస్తూ ప్రధానమంత్రి ఇలా పేర్కొన్నారు:

దశాబ్ద కాలంగా యువతను నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా వారిని శక్తిమంతులుగా మలచడానికి మా ప్రభుత్వం కృషిచేసింది. ఫలితంగా వారు స్వావలంబన సాధించి సంపదను సృష్టించేలా ఎదిగారు. సాంకేతిక శక్తిని కూడా ఉపయోగించి భారత్‌ను ఆవిష్కరణ, వ్యవస్థాపకతల నిలయంగా మార్చాం.

క్యూఎస్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ సూచీ అనేక వాస్తవాలను వెల్లడించింది. శ్రేయస్సు, యువత సాధికారత దిశగా మనం ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఇవి ఎంతగానో విలువైనవి."

లక్షిత గ్రామాల్లోని 92 శాతం డ్రోన్ సర్వే ఇప్పటికే పూర్తి

న్యూఢిల్లీ, జనవరి 17:స్వామిత్వ పథకంలో భాగంగా 65 లక్షలకు పైగా ఆస్తి కార్డులను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పంపిణీ చేయనున్నారు. జనవరి 18న మధ్యాహ్నం సుమారు 12 గంటల 30 నిమిషాలకు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా ప్రధాని 10 రాష్ట్రాలతోపాటు 2 కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 230కి పైగా జిల్లాల్లో 50,000కు పైగా గ్రామాల్లో ఆస్తి సొంతదారులకు ఈ ఆస్తి కార్డుల్ని పంపిణీ చేస్తారు.

పల్లెవాసుల కుటుంబాలకు సర్వేలో తేలిన ప్రకారం అత్యంత ఆధునిక డ్రోన్ మాధ్యమం ద్వారా 'రికార్డ్ ఆఫ్ రైట్స్' (హక్కులను సూచించే పత్రం)ను అందించడం ద్వారా భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల ఆర్థిక వృద్ధికి ఉపయోగపడాలన్న లక్ష్యంతో ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారు.

ఈ పథకం ఆస్తులను నగదు రూపంలోకి మార్చుకోవడానికి కూడా సాయపడుతుంది. అలాగే బ్యాంకు రుణాల మార్గమం ద్వారా సంస్థాగత రుణాలు పొందడానికి కూడా అవకాశాన్ని కల్పిస్తుంది.

ఆస్తులకు సంబంధించిన వివాదాల్ని తగ్గిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తుల్ని, ఆస్తి పన్నుల్ని మెరుగైన విధంగా లెక్కగట్టడానికి మార్గాన్ని సుగమం చేస్తుంది. గ్రామాల స్థాయిలో విస్తృత ప్రణాళికలను రూపొందించడానికీ ఈ పథకం తోడ్పడుతుంది.

డ్రోన్ సర్వేను మొత్తం 3.17 లక్షలకు పైగా గ్రామాల్లో చేశారు.

పోలవరం డయాఫ్రం వాల్.. నిర్మాణానికి చంద్రబాబు కేబినేట్ ఆమోదం ..

-రైతులకు పెట్టుబడి సాయం
-ఏటా రూ. 20వేలు ఇచ్చేందుకు రెడీ
-ఈ విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం
తక్షణమే పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం
-ఎన్టీఆర్ రైతు భోరోసాకు గ్రీన్ సిగ్నల్
-సచివాలయం ఉద్యోగుల రేషనలైజేషన్
-ఉచిత బస్సు ప్రయాణ పథకంపై చర్చ
-మరో 62 అన్నా క్యాంటీన్ల ఏర్పాటు
-ఇన్వెస్టర్లకు నామ మాత్ర ధరకు భూ కేటాయింపులు
-బనకచర్ల ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చ
-ఏపీ కేబినెట్‌లో పలు కీలక పథకాలకు ఆమోదం

అమరావతి, జనవరి 17:తల్లికి వందనం ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని చంద్రబాబు కేబినేట్ నిర్ణయించింది. అలాగే పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం తక్షణం ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. గత వైసీపీ ప్రభుత్వం నిషేదిత జాబితా నుంచి తొలగించిన ఏడు లక్షల ఏకరాల భూమిపై నిర్ణయం తీసుకునేందుకు కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇక పెట్రోలెయిన్ పరిశ్రమలకు విద్యుత్ చార్జీల సబ్సిడీ ఇవ్వాలని కేబినేట్ నిర్ణయించింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం కేబినేట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాహా.. కేబినేట్ మంత్రులంతా పాల్గొన్నారు.. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ మీటింగ్ ఇంకా కొనసాగుతున్నది.

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల రేషనలైజేషనకు చంద్రబాబు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్న లక్ష్యంతో 1.27 లక్షల మంది సచివాలయం ఉద్యోగులను రేషనలైజేషన్ చేయాలని భావించిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ఫ్రీ బస్ పథకం.. ఎన్టీఆర్ రైతు భరోసా

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేయాలని కేబినేట్ చర్చించింది.. ఈ పథకం అమలు కోసం ఏర్పాటు చేసిన కేబినేట్ సబ్ కమిటీ తన నివేదికను సీఎం చంద్రబాబుకు అందజేసింది.. దీనిపైనే ఎక్కువ సమయం చర్చ జరిగినట్ల సమాచారం. రాష్ట్రంలో రైతులకు రూ.20 వేలు సాయం అందించే విషయంపై కేబినేట్?లో చర్చ జరిగింది.

నధుల అనుసంధానం చేద్దాం..

ఏపీలో పెట్టుబడి పెట్టే పారిశ్రామిక వేత్తలకు భూమిని నామమాత్ర ధరలకే కేటాయించాలని కేబినేట్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. మద్యం దుకాణాలలో గీత కార్మికులకు 10 శాతం కేటాయింపుకు ఆమోద ముద్ర వేసింది. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇటీవల లేవనెత్తిన అభ్యంతరాలను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలో నదుల అనుసంధానం జరగాల్సిదేనని మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.. ఇదే సమయంలో, అంతర్-రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుచుకోవాలని కొందరు మంత్రులు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనపై కూడా ఏపీ కేబినెట్?లో చర్చించారు.

మరో 62 అన్నా క్యాంటిన్ల ఏర్పాటునకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ రైతు భరోసా ఇచ్చే అంశంపై చర్చ జరిగింది.. దీనిపై విధివిధానాలను ఖరారు చేశారు.. ఏపీలో మూడు పంటలు పండించే

మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని చూస్తున్న ప్రతి పెట్టుబడిదారునికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుంది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 17:భారతదేశంలోనే అతిపెద్ద మొబిలిటీ ఎక్స్‌పో అయిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తమ ప్రభుత్వం వరుసగా మూడోసారి ఎన్నికైనందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఏడాది 800 మంది ఎగ్జిబిటర్లు, 2.5 లక్షల మంది సందర్శకులు ఉన్నారని, జాతీయ రాజధాని ప్రాంతంలోని మరో రెండు వేదికల్లో ఎక్స్‌పో జరగడంతో ఈ ఏడాది ఎక్స్‌పో స్థాయి బాగా విస్తరించిందని ఆయన తెలిపారు. రాబోయే 5 రోజులలో, ఈవెంట్‌కు హాజరయ్యే చాలా మంది ప్రతినిధులతో అనేక కొత్త వాహనాలు ప్రారంభించబడతాయని శ్రీ మోదీ పేర్కొన్నారు. "భారతదేశంలో చలనశీలత యొక్క భవిష్యత్తుకు సంబంధించి గొప్ప సానుకూలత ఉందని ఇది చూపిస్తుంది" అని ఆయన అన్నారు. వేదిక వద్ద ఎగ్జిబిషన్‌కు తన సందర్శన గురించి ప్రస్తావిస్తూ, శ్రీ మోదీ "భారతదేశంలోని ఆటోమోటివ్ పరిశ్రమ అద్భుతంగా ఉంది మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉంది" అని ఉద్ఘాటించారు మరియు ప్రతి ఒక్కరికీ తన శుభాకాంక్షలు తెలిపారు.

ఇండియన్ ఆటో సెక్టార్ యొక్క గ్రాండ్ ఈవెంట్ సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ రతన్ టాటా మరియు మిస్టర్ ఒసాము సుజుకీలను గుర్తు చేసుకున్నారు. భారతీయ ఆటో రంగ వృద్ధికి, అలాగే భారతదేశంలోని మధ్యతరగతి కుటుంబాల కలలను సాకారం చేయడంలో ఇరువురు దిగ్గజాల సహకారం ఎంతో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. వారి వారసత్వం భారతదేశంలోని మొత్తం చలనశీలత రంగానికి స్ఫూర్తినిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రజల ఆకాంక్షలు మరియు యువత శక్తితో నడిచే భారతదేశ ఆటోమొబైల్ రంగం అపూర్వమైన పరివర్తనను చూస్తోంది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. గత ఏడాది కాలంలో భారత ఆటో పరిశ్రమ దాదాపు 12% వృద్ధి చెందిందని ఆయన తెలిపారు. ''మేక్ ఇన్ ఇండియా మరియు మేక్ ఫర్ ది వరల్డ్" అనే మంత్రంతో ఎగుమతులు పెరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఏటా అమ్ముడవుతున్న కార్ల సంఖ్య అనేక దేశాల జనాభాను మించిపోయిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఏడాదిలో దాదాపు 2.5 కోట్ల కార్ల విక్రయం భారత్‌లో నిరంతరం పెరుగుతున్న డిమాండ్‌ను తెలియజేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. చైతన్యం యొక్క భవిష్యత్తు విషయానికి వస్తే భారతదేశం ఎందుకు ఇంత అధిక అంచనాలతో చూస్తుందో ఈ వృద్ధి తెలియజేస్తుందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు.

''భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో ఐదవ-అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మరియు మూడవ అతిపెద్ద ప్రయాణీకుల వాహన మార్కెట్" అని శ్రీ మోదీ హైలైట్ చేశారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదుగుతున్నందున, దేశ ఆటో మార్కెట్ అపూర్వమైన పరివర్తన మరియు విస్తరణకు సాక్ష్యమిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. మేక్ ఇన్ ఇండియా చొరవ ద్వారా దేశంలోని అధిక యువత జనాభా, విస్తరిస్తున్న మధ్యతరగతి, వేగవంతమైన పట్టణీకరణ, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సరసమైన వాహనాలతో సహా భారతదేశంలో చలనశీలత యొక్క భవిష్యత్తును అనేక అంశాలు నడిపిస్తున్నాయని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. ఈ అంశాలు సమిష్టిగా భారతదేశంలో ఆటో రంగ వృద్ధిని పెంచుతున్నాయని ఆయన అన్నారు.

ఆటో పరిశ్రమ వృద్ధికి ఆవశ్యకత మరియు ఆకాంక్షలు రెండింటి యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, భారతదేశం ఈ రెండింటినీ కలిగి ఉందని మరియు భారతదేశం అనేక దశాబ్దాల పాటు ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన దేశంగా ఉంటుందని, యువత అతిపెద్ద కస్టమర్ బేస్‌గా ఉంటుందని ఉద్ఘాటించారు. ఈ పెద్ద యువత జనాభా గణనీయమైన డిమాండ్‌ను సృష్టిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదనంగా, మరొక ప్రధాన కస్టమర్ బేస్ భారతదేశంలోని మధ్యతరగతి అని మరియు గత దశాబ్దంలో, 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారని, వారి మొదటి వాహనాలను కొనుగోలు చేస్తున్న నయా-మధ్యతరగతిగా ఏర్పడ్డారని ప్రధాన మంత్రి సూచించారు. పురోగతి కొనసాగుతున్నందున, ఈ బృందం తమ వాహనాలను అప్‌గ్రేడ్ చేస్తుందని, ఆటో రంగానికి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన తెలిపారు.

భారతదేశంలో కార్లు కొనకపోవడానికి మంచి మరియు విశాలమైన రోడ్లు లేకపోవడం ఒక్కటి కారణమని పేర్కొన్న ప్రధాని, ఈ పరిస్థితి మారుతున్నదని మరియు "భారతదేశానికి ఇప్పుడు ప్రయాణ సౌలభ్యం ప్రధాన ప్రాధాన్యత" అని వ్యాఖ్యానించారు. గత ఏడాది బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ?11 లక్షల కోట్లకుపైగా నిధులు కేటాయించామని ఆయన పేర్కొన్నారు. భారతదేశం అంతటా బహుళ-లేన్ హైవేలు మరియు ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించబడుతున్నాయని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. ఖఓ గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ మల్టీమోడల్ కనెక్టివిటీని వేగవంతం చేసిందని మరియు లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించిందని ఆయన వ్యాఖ్యానించారు. జాతీయ లాజిస్టిక్స్ పాలసీ భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యంత పోటీతత్వ లాజిస్టిక్స్ ఖర్చులు కలిగిన దేశంగా మారుస్తుందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నాలు ఆటో పరిశ్రమకు అనేక కొత్త అవకాశాలను తెరుస్తున్నాయని మరియు దేశంలో వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌కు ఇది ఒక ముఖ్యమైన కారణమని ఆయన పేర్కొన్నారు.

లోక్‌పాల్ ఆఫ్ ఇండియా జనవరి 16న 1వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటుంది

న్యూఢిల్లీ, జనవరి 17:భారత లోక్‌పాల్ వ్యవస్థాపక దినోత్సవం మొదటిసారిగా జనవరి 16న న్యూఢిల్లీలోని మానేక్షా సెంటర్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ జస్టిస్ సంజీవ్ ఖన్నా సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ రోజు, 16.01.2014న లోక్‌పాల్ మరియు లోకాయుక్త చట్టం, 2013లోని సెక్షన్ 3 అమల్లోకి రావడం ద్వారా భారత లోక్‌పాల్ స్థాపించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు శ్రీ జస్టిస్ ఎన్.సంతోష్ హెగ్డే, భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు కర్ణాటక మాజీ లోకాయుక్త, పద్మభూషణ్ శ్రీ అన్నా హజారే, శ్రీ ఆర్.వెంకటరమణి, భారత అటార్నీ జనరల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన న్యాయవమూర్తులు హైకోర్టులు, హైకోర్టుల న్యాయమూర్తులు, రాష్ట్రాల లోకా యుక్త, భారత లోక్‌పాల్ మాజీ మరియు ప్రస్తుత సభ్యులు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఆఫీస్ బేరర్లు ఇండియా, సుప్రీం కోర్ట్ బార్ అసోసియేషన్, సుప్రీం కోర్ట్ అడ్వకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ మరియు ఢిల్లీ బార్ అసోసియేషన్. ప్రధాన జిల్లా మరియు సెషన్ న్యాయమూర్తులు మరియు ఢిల్లీ న్యాయవ్యవస్థ యొక్క అదనపు జిల్లా మరియు సెషన్ న్యాయమూర్తులు.

పద్మభూషణ్ శ్రీ అన్నా హజారే వర్చువల్ మోడ్ ద్వారా స్మారక కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగ్, సిబిఐ, సివిసి, ప్రభుత్వ రంగ సంస్థల సిబోలు వంటి వివిధ సంస్థల అధికారులు కూడా హాజరయ్యా రు.ముఖ్య అతిథి, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా స్వాగతించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథి, ప్రముఖులు మరియు ప్రతినిధులు శ్రీ జస్టిస్ లింగప్ప నారాయణ స్వామిని స్వాగతిస్తూ, సభ్యుడు లోక్‌పాల్ తన ప్రసంగంలో ఇలా అన్నారు - "ఈ సందర్భం ప్రతిబింబించే రోజుగా మాత్రమే కాకుండా, మన సమిష్టి నిబభారత లోక్‌పాల్ చైర్‌పర్సన్, శ్రీ జస్టిస్ .ఖాన్విల్కర్ తన ప్రసంగం లో, భారతదేశం యొక్క లోక్‌పాల్ ఆవిర్భావం "అవినీతిపై పోరాటానికి అంబుడ్స్‌మన్‌ని కోరుతూ పరివర్తన చెందిన పౌర సమాజ ఉద్యమం నుండి పుట్టిన ఒక ముఖ్యమైన మైలురాయి" అని విశదీకరించారు. ఆయన ఇలా అన్నారు - "ఈ రోజు, జనవరి 16, కేవలం స్వయంప్రతిపత్తి, స్వతంత్ర మరియు సుయో జెనరిస్ సంస్థగా లోక్‌పాల్ స్థాపన వేడుక మాత్రమే కాదు. ఇది మన ప్రజాస్వామ్యానికి పునాదిని ఏర్పరుచుకునే మరియు ప్రతి స్థాయిలో అవినీతి రహిత పాలనను సమర్థించే ప్రధాన విలువల పట్ల సమాన ఆలోచనలు గల వారందరి దృఢ నిబద్ధత యొక్క చిత్రణ గురించి కూడా. "ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిర్మూలనకు కొనసాగుతున్న మిషన్‌లో లోక్‌పాల్ ఒక ముఖ్యమైన సాధనం అని నొక్కిచెబుతూ, జస్టిస్ ఖాన్విల్కర్ నొక్కిచెప్పారు, "లోక్‌పాల్ ముందు సవాళ్లు ఎప్పుడూ అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. ఎందుకంటే అవినీతి నమూనా అభివృద్ధి చెందుతోంది. రాజకీయ నాయకులు, అధికారులు మరియు వ్యాపార ప్రయోజనాల మధ్య అనుబంధం మరింత బలపడింది. ఇది నిరంతర విజిలెన్స్ మరియు సమయానుకూలమైన మరియు సమర్థవంతమైన అనుసరణ ప్రక్షాళన యంత్రాంగానికి హామీ ఇస్తుంది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

అమరావతి, జనవరి 17: కోడుమూరు మండలం పాలకుర్తి గ్రామ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. కోడుమూరు పట్టణానికి చెందిన బండ శ్రీనివాసులు, సోమశేఖర్, ఐడియా శ్రీనులు ప్రమాదంలో మరణించారు.

జాతీయ రహదారిపై వెళ్తున్న లారీ టైరు పేలిపోవడంతో అదుపుతప్పి పక్క నుంచి వెళ్తున్న కారుపైకి దూసుకెళ్లింది. దీంతో కారులో ఉన్న ముగ్గురు దుర్మరణం చెందారు. ప్రమాదంలో మరో ఇద్దరికీ తీవ్రగాయాలు కాగా, వారిని ఆస్పత్రికి తరలించారు. మృతులు కోడుమూరు వాసులు సోమశేఖర్, శ్రీనివాస్, బండ శ్రీనుగా గుర్తించారు.

పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్నూలు నుండి వీరు పట్టుచీరల వ్యాపారం ముగించుకొని తిరిగి కోడుమూరుకు వస్తుండగా ఈఘటన జరిగినట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

సైబర్ భద్రత అనేది సముద్ర భద్రతలో ముఖ్యమైన అంశం

న్యూఢిల్లీ, జనవరి 17:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నియమాల ఆధారిత అంతర్జాతీయ క్రమంలో కనిపిస్తున్న గందరగోళాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశం యొక్క ప్రమాదకర మరియు రక్షణాత్మక ప్రతిస్పందనలను బలోపేతం చేయవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. జనవరి 17, 2025న న్యూఢిల్లీలో 2024 నావికా సివిలియన్ల సంవత్సరంగా నిర్వహించబడిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ, రక్షా మంత్రి, ఉద్రిక్త భౌగోళిక రాజకీయ భద్రతా దృశ్యం కారణంగా సాయుధ దళాలకు పెరుగుతున్న సంక్లిష్టతలను హైలైట్ చేసింది మరియు వారి క్లిష్టమైన సామర్థ్యాన్ని పెంచడానికి పిచ్ చేసింది. దేశం ప్రారంభంలో.

"మేము మొత్తం దశాబ్దాన్ని రక్షణ ఉ భద్రత కోణం నుండి అంచనా వేస్తే, ఇది అస్థిర దశాబ్దమని చెప్పగలం. మేము ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఘర్షణలు మరియు యుద్ధాలను చూస్తున్నాము. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, మన భద్రత కోసం ప్రణాళిక, వనరులు మరియు బడ్జెట్ అవసరం. సంప్రదింపుల విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ సవాళ్లను ఎలా ఎదుర్కోవాలనే దానిపై మేము అన్ని వాటాదారుల నుండి ఇన్‌పుట్‌లను తీసుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా మన బలగాలు సన్నద్ధంగా మరియు సిద్ధంగా ఉండాలి" అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు, సాయుధ దళాలలో అంతర్భాగమైన పౌర శ్రామిక శక్తి ప్రణాళిక ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు.

సైన్యం పెద్ద ఆదేశం ఉ సంక్లిష్టమైన నిర్మాణంతో ముందుకు సాగుతున్నదని మరియు దళాలకు గణనీయమైన బలాన్ని అందించడానికి తెరవెనుక పని చేస్తున్నప్పుడు "యూనిఫాం లేని సైనికులు" పౌర శ్రామిక శక్తి కీలక పాత్ర పోషిస్తుందని రక్షా మంత్రి నొక్కిచెప్పారు. దేశభక్తి, శౌర్యం మరియు క్రమశిక్షణ దేశాన్ని బెదిరింపులు ఉ సవాళ్ల నుండి రక్షించే వారి బాధ్యతను నెరవేర్చడానికి సైనికులకు సహాయపడతాయని మరియు భద్రతా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి పౌర శ్రామిక శక్తి ఈ విలువలను గ్రహించాలని ఆయన నొక్కి చెప్పారు. "జాతీయ సేవ యొక్క విస్తృత దృక్పథంలో, ప్రతి బాధ్యతగల పౌరుడు యూనిఫాం లేని సైనికుడే మరియు ప్రతి సైనికుడు యూనిఫాంలో ఉన్న పౌరుడే" అని ఆయన చెప్పారు.

భారతదేశం యొక్క వ్యూహాత్మక స్థానం మరియు హిందూ మహాసముద్ర ప్రాంతం లో దాని భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, నేటి కాలంలో నావికాదళాన్ని బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం యొక్క సంకల్పాన్ని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. . మజాగాన్ డాక్ లిమిటెడ్ భారతదేశంలో నిర్మించిన మూడు ప్రపంచ స్థాయి యుద్ధనౌకలు - సూరత్, ఎఐూ నీలగిరి ఉ వాఘ్‌షీర్‌లను ఇటీవల ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు, ఇది అన్ని వాటాదారుల సమిష్టి కృషి ఫలితంగా జరిగిందని పేర్కొంది.

స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ- ప్రకటించిన కేంద్రం ..

న్యూఢిల్లీ, జనవరి 17: విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం శుభవార్త చెప్పింది. స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అధికారికంగా వెల్లడించారు. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. స్టీల్ ప్లాంట్ ఆపరేషనల్ పేమెంట్స్ కోసం రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజ్ ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించినందు గాను ప్రధాని మోదీకి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు సైతం కేంద్రానికి థ్యాంక్స్ చెప్పారు..

స్టీల్ ప్లాంట్ వద్ద కార్మికుల సంబరాలు..

స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం నిధులు కేటాయించిన సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు? ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు భీమిలి నియోజకవర్గం శాసన సభ సభ్యుడు గంటా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు?

ఎలక్ట్రిక్ వాహనాలు మొబిలిటీ రంగం ఆకారాన్ని మారుస్తున్నాయి.. మొదటిసారిగా ఆటో కొనుగోలుదారులు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాలి: శ్రీ గోయల్

న్యూఢిల్లీ, జనవరి 17:భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో పరిశ్రమ నిపుణులు, మొబిలిటీ ఎకోసిస్టమ్ ప్రతినిధులు, భాగస్వామ్య సంఘాలు, విదేశీ రాయబార కార్యాలయాల ప్రతినిధులతో కూడిన శక్తివంతమైన మరియు ఉత్సాహభరితమైన ప్రేక్షకుల సమక్షంలో ప్రారంభించారు. మరియు మిషన్లు, ప్రభుత్వ అధికారులు, విధాన రూపకర్తలు మరియు ప్రెస్ మరియు మీడియా సభ్యులు. దిగ్గజాలు రతన్ టాటా మరియు ఒసాము సుజుకీల సహకారాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు, వారి వారసత్వం చలనశీలత రంగానికి స్ఫూర్తినిస్తుందని అన్నారు.

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆటోమోటివ్ ఎక్స్‌పోగా అవతరించింది. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య ఉ పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ విషయాన్ని తెలిపారు. ఎక్స్‌పో మొబిలిటీ ఎకోసిస్టమ్ - ఆటోమొబైల్స్ యొక్క విలువ గొలుసును ఒకే గొడుగు కింద ఆటో-సంబంధిత భాగాలకు తీసుకువచ్చిందని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది నాటికి ఈ ఎక్స్‌పో ప్రపంచంలోనే అతిపెద్ద ఆటో షోగా అవతరించనుందని, ప్రపంచానికి ఆటోమొబైల్ రంగానికి వన్ స్టాప్ డెస్టినేషన్‌గా కూడా అవతరించనుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ గోయల్ గ్లోబల్ లీడర్‌లను, ఇన్నోవేటర్‌లను మరియు విధాన రూపకర్తలను స్వాగతించారు, ఎక్స్‌పోను సహకారం మరియు ఆవిష్కరణలకు డైనమిక్ వేదికగా మార్చడంలో వారి ప్రయత్నాలను ప్రశంసించారు. భారతదేశం యొక్క పెరుగుతున్న వినియోగదారుల స్థావరం మరియు వ్యాపార-స్నేహపూర్వక పర్యావరణ వ్యవస్థ లోకి ప్రవేశించడానికి అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూ, గ్లోబల్ భాగస్వామ్యాల కోసం ఈ ఎక్స్‌పో పిలుపునిస్తుంది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 మొత్తం మొబిలిటీ వాల్యూ చైన్‌ను ఒకే గొడుగు కింద ఏకం చేసే లక్ష్యంతో ఒక ల్యాండ్‌మార్క్ ఈవెంట్ అవుతుందని వాగ్దానం చేసింది. ఎక్స్‌పో 17-22 జనవరి 2025 వరకు మూడు దిగ్గజ వేదికలు - భారత్ మండపం, న్యూఢిల్లీ, యశోభూమి, ద్వారక మరియు ఇండియా ఎక్స్‌పో సెంటర్ ఉ మార్ట్, గ్రేటర్ నోయిడాలో నిర్వహించబడుతుంది.

భారతదేశంలోని ప్రముఖ సమావేశాలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు మరియు ఎగ్జిబిషన్‌ల (ఓఎఐఇ) గమ్యస్థానాలను అభివృద్ధి చేయడంలో ప్రధానమంత్రి దృష్టి గురించి మాట్లాడిన శ్రీ గోయల్, ఈ మౌలిక సదుపాయాల యొక్క వేగవంతమైన అభివృద్ధి నుండి దేశం ప్రయోజనం పొందుతోందని హైలైట్ చేశారు. గత ఏడాది భారత్ మండపంలో మాత్రమే జరిగిన భారత్ మొబిలిటీ ఈ ఏడాది 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో యశోభూమి మరియు గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ ఉ మార్ట్‌తో సహా మూడు ప్రదేశాలలో జరుగుతోంది. "ఈ ఎక్స్‌పో కోసం మొత్తం మొబిలిటీ పరిశ్రమ, మొత్తం ప్రభుత్వం మరియు దేశం మొత్తం కలిసి వచ్చాయి" అని ఆయన చెప్పారు.

భారత్ మొబిలిటీ 2025 భారతదేశ కథనాన్ని ప్రపంచానికి అందజేస్తుందని, ఇది పెట్టుబడులను పెంపొందించి, దేశానికి వాణిజ్యాన్ని పెంచుతుందని శ్రీ గోయల్ సూచించారు. ఆటో పరిశ్రమ ఆత్మనిర్భర్ భారత్ మరియు మేక్ ఇన్ ఇండియాకు చిహ్నంగా ఉద్భవించిందని, స్టార్టప్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. 2047 నాటికి వికిక్షిత్ భారత్‌ను సాధించడంలో మొబిలిటీ రంగం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని హైలైట్ చేసిన శ్రీ గోయల్, ఎక్స్‌పోలో చేసిన సహకారాలు ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇస్తాయని మరియు ప్రజల జీవన సౌలభ్యాన్ని పెంపొందిస్తాయని సూచించారు.

రోడ్డుప్రమాదంలో ఆరుకు చేరిన మృతుల సంఖ్య

తిరుపతి, జనవరి 17:చిత్తూరు జిల్లా వేలూరు రోడ్డులో గంగాసాగరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఈ ప్రమాదంలో మరో 15మంది గాయపడ్డారు. గాయపడిన వారిని వేలూరు, చిలాపల్లి సిఎంసి ఆస్పత్రులకు, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు, గాయపడిన వారు ఎక్కువ మంది తమిళనాడుకు చెందినవారు ఉన్నారు.

మృతుల్లో ఇద్దరు తిరుపతి వాసులున్నారు. నలుగురని గుర్తించారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉంది. తమిళనాడుకు చెందిన వేంకటేశ్వరస్వామి భక్తులు వైకుంఠం ద్వార దర్శనానికి వచ్చి, దర్శనం చేసుకొని, తిరిగి వెళ్తుండగా, ప్రమాదం వీరిని వెంబడించింది. చిత్తూరు వేలూరు రోడ్డులో గంగాసాగర్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి 12గంటల దాటిన తర్వాత ఈ ప్రమాదం జరిగింది.

తిరుపతి నుంచి తమిళనాడులోని మధురైకి వెళుతున్న శ్రీ రంగనాథన్ ప్రైవేటు ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురైంది. బస్సును టిప్పర్ వెనుక నుంచి ఢీకొనడంతో బస్సు బోల్తా పడి, 20 అడుగుల పాటు జారుకుంటూ వెళ్లి రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో ఉన్న కరెంటు పోల్ లోకి చొచ్చుకొనిపోంయింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడ

రూ.88.33 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత!

-ర్యాపిడో, ఓలా, ఉబేర్ ద్వారా సరఫరా
-గ్యాస్‌స్టవ్ వ్యాపారం ముసుగులో హెరాయిన్ సరఫరా
-గుర్తించిన పోలీసులు

హైదరాబాద్, జనవరి 17: డ్రగ్స్ సరఫరాపై రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు ఉక్కుపాదం మోపారు. సైనిక్‌పురిలో గ్యాస్ వ్యాపారం ముసుగులో హెరాయిన్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ ముఠాను

పోలీసులు పట్టుకున్నారు. గ్యాస్ స్టవ్ విడిభాగాల ముసుగులో ఈ ముఠా హెరాయిన్‌ను సరఫరా చేస్తుండగా.. కన్స్యూమర్లకు ర్యాపిడో, ఓలా, ఉబేర్ వంటి రవాణా సేవల ద్వారా డ్రగ్స్ అందజేస్తున్నారని విచారణలో వెల్లడైందని కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఈ ముఠా చాలా కాలంగా డ్రగ్స్ సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. స్టూడెంట్స్‌ను టార్గెట్ చేస్తూ ముందుగా వారికి డ్రగ్స్ పట్ల ఆసక్తి కలిగించడంతో మొదలుపెట్టి తరువాత డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు నిర్ధారించారు.

గత ఏడాది నుండి ఇప్పటివరకు రాచకొండ పోలీసులు రూ.88 లక్షల 33 వేల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 2,437 కిలోల గంజాయి, 277 గ్రాముల ఎండీఎంఏ, 23 గ్రాముల హెరాయిన్, 96 కిలోల పాపిస్ట్రా, 27 కిలోల హాషిష్ ఆయిల్, నాలుగు కిలోల ఓపియం సీజ్ చేశామని సుధీర్ బాబు తెలిపారు. డ్రగ్ పెడ్లర్లను పట్టుకోవడం వల్ల కొత్త కొత్త రూట్ల ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. దీనిని అడ్డుకోవడంలో భాగంగా ఓలా, ఉబేర్ వంటి సంస్థలతో ప్రత్యేక మీటింగ్‌లు నిర్వహించనున్నామని సీపీ తెలిపారు. డ్రగ్స్ రవాణా చేస్తున్న వ్యక్తులకు తెలియకుండా రైడర్ల ద్వారానే సరఫరా జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ డ్రగ్ ముఠాలపై మరింత కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

నేటి నుంచి విశాఖ నుంచి చర్లపల్లికి ప్రత్యేక రైళ్లు...

హైదరాబాద్, జనవరి 17: సంక్రాంతి పండుగ వేడుకలు ముగిశాయి. పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు వెళ్లిన నగర వాసులు, ఉద్యోగులు అందరూ హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. దీంతో విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారిపై రద్దీ నెలకొంది. . దీనికితోడు రైళ్లలోనూ రద్దీ నెలకొంది. ఈ క్రమంలో దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ వచ్చే ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు తెలిపింది. ఈ రైళ్లు 18, 19 తేదీల్లో విశాఖపట్టణం నుంచి చర్లపల్లి వరకు నడవనున్నాయి.

విశాఖ –చర్లపల్లి –భువనేశ్వర్ రైలు.. 18వ తేదీన రాత్రి 7.45 గంటలకు విశాఖలో బయలుదేరుతుంది. 19వ తేదీ ఉదయం 7గంటలకు చర్లపల్లికి చేరుతుంది. 19వ తేదీ ఉదయం 9గంటలకు చర్లపల్లిలో బయలుదేరి సాయంత్రం 7.30 గంటలకు విశాఖ చేరుకుంటుంది. 7.50 గంటలకు బయలుదేరి 20వ తేదీ తెల్లవారు జామున 2.15 గంటలకు భవనేశ్వర్ చేరుతుంది.

విశాఖ – చర్లపల్లి – విశాఖ రైలు .. 18వ తేదీ సాయంత్రం 6.20 గంటలకు విశాఖలో బయలుదేరుతుంది. 19వ తేదీ ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. 19వ తేదీ ఉదయం 10గంటలకు చర్లపల్లిలో బయలుదేరి రాత్రి 10గంటలకు విశాఖకు చేరుకుంటుంది.

విశాఖ – చర్లపల్లి – విశాఖ రైలు.. 19వ తేదీ సాయంత్రం 6.20గంటలకు విశాఖలో బయలుదేరి 20వ తేదీ ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. 20వ తేదీ ఉదయం 10గంటలకు చర్లపల్లిలో బయలుదేరి రాత్రి 10గంటలకు విశాఖ చేరుకుంటుంది.

చంద్రబాబు ఏడు నెలల పాలన అద్భుతం.. టీజీ వెంకటేశ్

అమరావతి, జనవరి 17: చంద్రబాబు అనుభవం వల్ల కూటమి ప్రభుత్వం ఏడు నెలల పాలన అద్భుతంగా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు టీజీ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఏపీలో కేంద్రం నిధులు ఇచ్చే ప్రాజెక్టులే వేగంగా ముందుకు వెళున్నాయన్నారు. రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాటం మొదలు పెట్టింది తానేనని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్ గుర్తు చేశారు.

రాయలసీమ ప్రాంతం వెనకబడిందని ఆధారాలతో సహా పొలిటికల్ పార్టీలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో దివంగత నేత ప్రణబ్ ముఖర్జీ మాకు పూర్తి మద్దతు తెలిపిన విషయాని గుర్తు చేశారు. తెలంగాణ విభజనకు అప్పటి సిఎం రోశయ్య మద్దతు తెలపలేదని చెప్పారు. విభజన నేపథ్యంలో ట్యాంకు బండ్ పై విగ్రహాలు పగలకొడుతున్నప్పుడు శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహం పగలగొట్టే ముందు మాపై దాడి చేయండని కోరాను. వెంటనే ఆందోళన కారులు మమ్మల్ని గౌరవించి వెనక్కి వెళ్ళారన్నారు. రాష్ట్ర విభజన హామీల అమలు చేసే దిశగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చర్యలు మొదలు పెట్టాలన్నారు. విభజన హామీల అమలుకు తెలంగాణ పొలిటికల్ పార్టీలు కూడా సహకరించాలన్నారు. తద్వారా వెనుకబడిన ఏపీ అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. వీటివల్ల ఉభయ తెలుగు రాష్ట్రాలు లాభపడతాయన్నారు. ఏపీలో కేంద్రం నిధులు ఇచ్చే ప్రాజెక్టులే వేగంగా ముందుకు వెళున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు ముఖ్యమైన ప్రాజెక్టులపై దృష్టి సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

ఏపీ పారిశ్రామిక వేత్తలు తెలంగాణలో ట్యాక్స్ లు కడుతున్నారు. అందులో మనకు రావాల్సిన షేర్లు, జీఎస్టీ రావడం లేదన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీనిపై చొరవ తీసుకోవాలని కోరారు. సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జితో ప్రాజెక్టు చేపట్టాలని కేంద్ర మంత్రి గడ్కారిని కోరాను. అందుకు గడ్కారి ఓకే అన్నారని తెలిపారు. కానీ గత ప్రభుత్వం అందుకు ప్రతిపాదనలు పంపకపోవడం వల్ల ఆ ప్రాజెక్టు వెనక్కి వెళ్లిందన్నారు. రాయలసీమ డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతామన్నారు. గత ప్రభుత్వం అనుమతి లేకుండా పోతిరెడ్డిపాడు వద్ద రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టిందని, దీంతో ఆ ప్రాజెక్టు మధ్యలోనే ఆగిందన్నారు. భారీగా ప్రజాధనం వృథా అయిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమలో పారిశ్రామిక విప్లవం వస్తోందన్నారు. నా కుమారుడు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సీమలో ప్రాజెక్టుల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. హంద్రీనీవా ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఆయకట్టు మొత్తానికి నీరందించేలా కాలువల పనులు చేపట్టాలని టీజీ వెంకటేష్ కోరారు.

వైసీపీ, వామపక్ష పార్టీలు ఇంకా నిషాలో ఉన్నారు. కేంద్ర పెద్దల నిర్ణయం మేరకే రాష్ట్ర నాయకత్వ మార్పు ఉంటుందన్నారు. బీజేపీ పెద్దలు.. మెగాస్టార్ చిరంజీవి స్నేహ పూర్వకంగా ముందుకు వెళ్తున్నారు. తదుపరి విషయాలు తనకు తెలియవన్నారు. ఆర్యవైశ్యులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. డోన్ టీడీపీ నాయకుడిపై దాడిచేసిన వారిని రెండు రోజుల్లో అరెస్టు చేయాలి.. లేకుంటే ఆందోళనలు మొదలు పెడతామన్నారు. గత ప్రభుత్వంలో ఆలయాలపై ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్నూల్ కు హైకోర్టు బెంచ్ గతంలోనే వచ్చేది. కానీ కొంతమంది న్యాయవాదులు ఆందోళనలు చేయడం వల్ల ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తుందన్నారు. చంద్రబాబు సానుకూలంగా ఉన్నారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని, సీమ ప్రజల కళ నెరవేర్చాలని టీజీవి సూచించారు.

ఢిల్లీ ఎన్నికలలో ఓటర్లపై బిజెపి ఉచితాల జల్లు

న్యూఢిల్లీ, జనవరి 17:ఉచిత పథకాలకు దూరంగా ఉండే కమలనాథులు తాజాగా యు టర్న్ తీసుకున్నారు.. గత రెండు సార్లు ఆప్ చేతిలో భంగపడ్డ బిజెపి ఈసారి ఎలాగైనా హస్తిన పీఠం కైవసం చేసుకునేందుకు తన సర్వ శక్తులను ఒడ్డుతున్నది.. దీంతో ఆ పార్టీ ఉచిత తాయిలాను బయటకు తీసింది.. ఆప్, కాంగ్రెస్ పార్టీలకు తీసిపోని విధంగా ఢిల్లీ ఓటర్లపై ఫ్రీ పథకాలను కుమ్మరించింది.. దేశ రాజధాని వాసులకు పలు సంక్షేమ పథకాలతో పాటు ఉచితాలతో భరోసా ఇస్తూ భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పత్ర-1'ను శుక్రవారంనాడు ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ మేనిఫెస్టోను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆ పత్రాన్ని విడుదల చేశారు.

ఓటర్లను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా ఢిల్లీలోని ప్రతి మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని బీజేపీ ప్రకటించింది. మహిళా సాధికారికత లక్ష్యంగా వారికి మరింత ఆర్థిక పరిపుష్టి కల్పిస్తామని హామీ ఇచ్చింది. పెరుగుదుల ధరవరలతో గృహాలపై పడుతున్న భారాన్ని దష్టిలో ఉంచుకుని ఎల్పీజీ సిలెండర్లపై రూ.500 సబ్సిడీ ఇస్తామని వాగ్దానం చేసింది. పండుగలకు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తానని హామీ ఇచ్చింది. ఇక వృద్ధాప్యపు పించన్ 2500, 3000



ఇస్తామని పేర్కొంది.

మేనిఫెస్టో విడుదల అనంతరం జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ, నగర వాసుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు కొత్తగా చర్యలు తీసుకుంటూ అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పారు. బడుగు వర్గాలతో సహా సమాజంలోని అన్నివర్గాలను సంక్షేమానికి పార్టీ కృషి చేస్తుందన్నారు. 2014లో తాము 500 వాగ్దానాలు చేశామని, 499 వాగ్దానాలను అమలు చేశామని, 2019లో 235 వాగ్దానాల్లో 225 నెరవేర్చామని చెప్పారు.

తక్కినవి కూడా వివిధ దశల్లో అమలుకు సిద్ధమవుతున్నాయని నడ్డా చెప్పారు.

మేనిఫెస్టోలో కీలక వాగ్దానాలు

-మహిళా సమృద్ధి యోజన కింద రూ.2,500 ఆర్థిక సాయం

-ఢిల్లీలోని పేద మహిళలకు రూ.500 సిలెండర్ సబ్సిడీ

-ప్రతి హోలి, దిపావళికి ఒక సిలెండర్ ఉచితం

గర్భిణీ స్త్రీలకు రూ.21,000 సాయం

-తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆయుష్మాన్ భారతి యోజనకు నిర్ణయం,

అదనంగా రూ.50,00 హెల్త్ కవర్.

మహిళలకు 6 న్యూట్రీషనల్ కిట్‌లు,

వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ పూర్తి : టిటిడి

తిరుపతి, జనవరి 17:తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం జనవరి 19వ తేదీ చివరి రోజు కోసం జారీ చేసే సర్వదర్శనం టోకెన్ల జారీ శుక్రవారం తో పూర్తి అయ్యింది. జనవరి 20న శ్రీవారి దర్శనం కోరే భక్తులు సర్వ దర్శనం క్యూ లైన్‌లో చేరుకుని మాత్రమే శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. జనవరి 19న వైకుంఠ ద్వార దర్శనం ముగియడంతో పాటు, ఆదివారం రానుండడంతో భక్తుల రద్దీ అధికం కానుండడంతో జనవరి 20వ తేదీన సర్వదర్శనం భక్తులు క్యూలైన్లు లోకి వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

జనవరి 20 వ తేదీ దర్శనానికి గాను ముందు రోజు అనగా 19న ఆఫ్‌లైన్‌లో శ్రీ వాణి టిక్కెట్లు జారీ చేయబడవు. అదేవిధంగా, జనవరి 20న ప్రోటోకాల్ మినహా బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. దీంతో 19న విఐపి బ్రేక్ దర్శనం కోసం ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని అధికారులు ప్రకటించారు..

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ

హైదరాబాద్, జనవరి 17: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఉన్న లక్షన్నర నగదుతో పాటు.. అభరణాలు చోరీ చేశారట దొంగలు. దీంతో ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు పొన్నాల సతీమణి అరుణా దేవి. రంగంలోకి దిగారు పోలీసులు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు పోలీసులు. ఇక.. ఈ సంఘటన జరిగిన సమయంలో పొన్నాల లక్ష్మయ్య ఫ్యామిలీ ఇంట్లో లేరని సమాచారం. జనగామాలో ఉన్నట్లు చెబుతున్నారు.

ఫిబ్రవరి 19 నుంచి శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.. ఏర్పాట్లపై ఈవో సమీక్ష

అమరావతి, జనవరి 17:జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. దాదాపు 11 రోజుల పాటు ఉత్సవాలు దేవస్థానం వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఈ క్రమంలో ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ఈవో శ్రీనివాసరావు దేవస్థానం అధికారులు, అర్చకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సంక్రాంతి బ్రహ్మోత్సవాలు విజయవంతయ్యేందుకు సహకరించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే తరహాలో జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.

ప్రతి ఉద్యోగి భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. ఎక్కడా అసౌకర్యం కలుగకుండా ఉండేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను మేరకు ఏర్పాట్లలో నిమగ్నం కావాలని చెప్పారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19న మొదలవుతాయని తెలిపారు. భక్తులు ముందస్తుగానే శ్రీశైల క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలోనే ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించేలా చూడాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమష్టిగా విధులు నిర్వర్తించాలని చెప్పారు.

వైదిక సిబ్బంది, ఆలయ విభాగ అధికారులు పరస్పర సమన్వయంతో ఉత్సవాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కైంకర్యాలన్నీ సంప్రదాయ బద్ధంగా జరిపించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు. ఉత్సవాల్లో కైంకర్యాల సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. మహాశివరాత్రి పర్వదినమైన ఫిబ్రవరి 26న జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం, మరుసటి రోజున నిర్వహించే రథోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం పెద్దచెరువు, భీముని కొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి తదితర చోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు, జ్యోతిర్ముడి సమర్పణకు ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా ఉండాలన్నారు. క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా దర్శనం కోసం బారులు తీరే భక్తులకు ఎప్పటికప్పుడు మంచినీరు, అల్పాహారం అందజేయాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. ఇందు కోసం స్వచ్ఛంద సేవకుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. క్యూలైన్లలో బారికేడ్లు భద్రంగా ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యంపై దృష్టిసారించాలన్నారు.

పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులకు లేకుండా చూడాలన్నారు. ఈ విషయంలో పోలీస్‌శాఖ సహకారం తీసుకోవాలన్నారు. పాతాళగంగలో రక్షణ ఏర్పాట్లు, దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఈవో ఆర్ రమణమ్మ, ప్రధాన అర్చకులు వీరస్వామి, ఉమానాగేశ్వరశాస్త్రి, పూర్ణానంద ఆరాధ్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరో బ్యాంకు దోపిడీ.. రూ.15 కోట్ల విలువైన ఆభరణాలు చోరీ

న్యూఢిల్లీ, జనవరి 17:కర్ణాటకలో మరో బ్యాంకు దోపిడీ ఘటన చోటుచేసుకుంది. ఉల్లాల్ సమీపం లోని కెసి రోడ్ బ్రాంచ్‌లోని కోటేకర్ వ్యవసాయ సహకార బ్యాంకులో శుక్రవారం మధ్యాహ్నం ఆరుగురు సాయుధ దుండగులు చోరీకి పాల్పడ్డారు. బ్యాంకు సిబ్బందిని తుపాకులతో బెదిరించి రూ.15 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.5 లక్షల నగదు దోచుకుని కారులో పరారైనట్లు అధికారులు తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ స్పీకర్ యూటీ ఖాదర్ ఘటనా స్థలాన్ని సంద ర్శించారు.. విచారణ వేగవంతం చేయాలని పోలీసులను ఆదేశించారు.

కాగా, కర్ణాటకలోని బీదర్ లో నిన్న (గురువారం) దొంగలు భీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన వాహనంపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఓ సెక్యూరిటీ గార్డు మృతి చెందగా, ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు.

ఫ్రీ బస్సు పేరుతో మగపిల్లలకు ఇజ్జత్ లేకుండా చేసిండు.. మండిపడ్డ మహిళ

హైదరాబాద్, జనవరి 17: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై రాష్ట్రంలోని మహిళలందరూ తీవ్ర అగ్రహంతో ఉన్నారు. ఎందుకంటే తమకు ఇచ్చిన ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకపోవడమే. ఒక్క ఫ్రీ బస్సు అమలు చేసి.. బస్సుల్లో కొట్లాటలు పెట్టాడని రేవంత్ సర్కార్‌పై మహిళలు నిప్పులు చెరుగుతున్నారు.

ఇవాళ రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రైతు ధర్నా సభలో ఓ మహిళా రైతు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కడిగి పారేసింది. నాకు నాలుగు ఎకరాల పొలం ఉంది.. క్రాప్ లోన్ రూ. 54 వేలు తీసుకున్నాను.. కానీ రుణమాఫీ కాలేదు నాకు. అందరికీ రుణమాఫీ అయిందని ముఖ్యమంత్రి అబద్ధం చెబుతున్నాడు. అందరికీ మాఫీ అయింది కానీ మాకు కాలేదు. రూ. 500కే గ్యాస్ అన్నాడు.. కానీ రూ. 900 తీసుకుంటున్నరు. తిరిగి రూ. 400 మా ఖాతాలో పడట్లేదు. రైతుబంధు కూడా రాలేదు. ఫ్రీ బస్సులో పోతలేను. అది ఒక్కటి నడుస్తున్నది. తులం బంగారంలేదు. రూ. 2500 లేవు. మా ఆయనకు కేసీఆర్ 2 వేల పెన్షన్ ఇచ్చిండు. ఇప్పుడు ఆ నాలుగు వేల పెన్షన్ ఎక్కడ పోయిందో. పుల్ల గీసి అంటుపెట్టాలి.. మరి ఏం మంచిగ జేస్తుండు.. ఫ్రీ బస్సు అని మగపిల్లలకు ఇజ్జత్ లేకుండా చేసిండు. అది పద్ధతి కాదు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మహిళా రైతు చెన్నమ్మ రుసరుసలాడారు.

ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్: అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, జనవరి 17:ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు. కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు.

కాగా, ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5 లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేయాలని డిసెంబర్ 24న ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.

మరోవైపు ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్ అమలు కోసం ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

స్క్రాప్ దుకాణాల్లో చోరీ.. నలుగురి రిమాండ్

-రూ.7.64 లక్షల నగదు, టాటా ఏసీ ట్రాలీ వాహనం, టన్ను కాఫర్ వైర్ స్వాధీనం

హైదరాబాద్, జనవరి 17:స్క్రాప్ దుకాణాల్లో తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడుతున్న నలుగురు నిందితులను జీడిమెట్ల, బాలానగర్ సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. గురువారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ కె.సురేశ్‌కుమార్, బాలానగర్ ఏసీపీ హన్మంతరావు, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్, డీఐ కనకయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజులతో కలిసి వివరాలను వెల్లడించారు. సుభాష్‌నగర్ డివిజన్ రాంరెడ్డినగర్‌లో గోపిరెడ్డి, బాలకృష్ణ అనే వ్యక్తి స్క్రాప్ గోదాం నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే బాలకృష్ణ ఈనెల 9వ తేదీన రాత్రి 8 గంటలకు గోదాం గేటుకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం వెళ్లి చూసేసరికి గేటు గోడం తాళాలు పగులగొట్టి ఉన్నాయి. గోదాంలో ఉన్న రెండు క్వింటాళ్ల కాఫర్ వైర్‌తోపాటు లోపల ఉన్న టాటా ఏసీ ట్రాలీ వాహనం కనిపించలేదు. దీంతో బాలకృష్ణ జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సుమారు 150 సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం ఈ చోరీలకు పాల్పడింది కాలపత్తర్‌కు చెందిన సయ్యద్ ఫెరోజ్ (31), మహమ్మద్ అలాం(26), అస్లాం ఖాన్(42), రాజేంద్రనగర్‌కు చెందిన మహ్మద్ గఫూర్(46)గా గుర్తించారు.

గురువారం ఉదయం వీరిని గాజులరామారం చౌరస్తాలో అనుమానంగా తిరుగుతుండగా.. అదుపులోకి తీసుకున్నారు. అనంతరం స్టేషన్‌కు తరలించి విచారించగా.. చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.7.64 లక్షల నగదు, ఒక టాటా ఏసీ ట్రాలీ వాహనం, ఒక టన్ను కాఫర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. వీరికి సహకరించిన మరో వ్యక్తి సోహెల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురిలో సయ్యద్ ఫెరోజ్‌పై 2011లో వంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో, మహ్మద్ అల్లాంపై 2023లో హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు ఉన్నది. వీరిద్దరూ పాత నేరస్తులు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీసీఎస్ బాలానగర్, జీడిమెట్ల పోలీసులను డీసీపీ అభినందించారు.

మానవ హక్కుల ఉద్యమకారుడు,
పీడితప్రజల హక్కుల కోసం పోరాడిన
అవిశ్రాంత యోధుడు,
ప్రముఖ న్యాయవాది

గొర్రెపాటి మాధవరావు గారి
సంస్మరణసభ

సమయం :
19 జనవరి 2025 ఆదివారం సా॥ గం॥ 6.00 లకు
వేదిక :
సీనియర్ సిటిజన్స్ హాలు, కవిరాజుపార్కు, నందులపేట, తెనాలి
అధ్యక్షత :
జి. రోహిత్, కన్వీనర్, మానవ హక్కుల వేదిక, కృష్ణా జిల్లా
వక్తలు :
కె.వి. జగన్నాధరావు
రాష్ట్ర అధ్యక్షులు, మానవ హక్కుల వేదిక, ఆంధ్రప్రదేశ్
వై. రాజేష్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మానవ హక్కుల వేదిక, ఆంధ్రప్రదేశ్
వి.ఎస్. కృష్ణ
ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటి సభ్యులు, మానవ హక్కుల వేదిక

అందరూ ఆహ్వానితులే
మానవ హక్కుల వేదిక
గుంటూరు జిల్లా శాఖ

ఖమ్మంలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రను విజయవంతం చేయండి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు

ఖమ్మం, జనవరి 17 (నేటినిజం ప్రతినిధి) : ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణం లో అనంతరం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడి కి 250చదరపు గజాల ఇంటి స్థలాన్ని, గృహాన్ని నిర్మించుకునేందుకు 10లక్షల రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది. 6గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది. మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశాలలో చెప్పడం జరుగుతుంది. 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని..? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు. గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది. అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు. సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది, ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, పగడాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి, లింగనబోయిన సతీష్, బట్టు రాజేంద్ర నాయక్, బెల్లంకొండ నాగేశ్వరావు, బాలిని భాస్కర్ రెడ్డి, కామని అనంతలక్ష్మి, స్వరూప రెడ్డి, ధనలక్ష్మి, జయ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు మరొక ఎదురుదెబ్బ

-అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్యకు 14 ఏళ్ళ జైలు శిక్ష

ఇస్లామాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు మరొక ఎదురుదెబ్బ తగిలింది. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు, ఆయన భార్య బుష్రా బీబీలను అవినీతి నిరోధక కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో ఇమ్రాన్‌కు 14 సంవత్సరాల జైలు శిక్షను, బుష్రాకు ఏడు సంవత్సరాల జైలు శిక్షను కోర్టు విధించింది. ఇమ్రాన్‌కు పది లక్షలు, బుష్రాకు 5 లక్షల పాకిస్తానీ రూపాయల జరిమానాను కోర్టు విధించింది. అడియాలా జైలులో కట్టుదిట్టమైన భద్రత మధ్య న్యాయమూర్తి నసీర్ జావేద్ రాణా తుది తీర్పు చదివి వినిపించారు. అల్ ఖాదిర్ ట్రస్ట్ కేసు వివరాలలోకి వెళితే, లండన్‌లో ఉంటున్న పాకిస్తాన్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుస్సేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ ప్రభుత్వం పాకిస్తాన్‌కు పంపగా, ఆ సొమ్మును ఇమ్రాన్ ఖాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని వారిపై ఉన్న ఆరోపణ. ఆ సొమ్మును జాతీయ ఖజానాలో జమ చేయకుండా సుప్రీం కోర్టు అంతకు ముందు రియాజ్ హుస్సేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదు నుంచి కట్టారనేది వారిపై ఉన్న అభియోగం.దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతులు నెలకొల్పబోతున్న అల్ ఖాదిర్ విశ్వవిద్యాలయానికి 57 ఎకరాలను రియాజ్ హుస్సేన్ ఇచ్చినట్లు చెబుతున్నారు. జాతీయ ఖజానాకు 19 కోట్ల పౌండ్లు మేరకు నష్టం కలిగించారని ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీ, మరి ఆరుగురిపై ఆరోపణలతో జాతీయ జవాబుదారీ మండలి (ఎన్ఎబి) 2023 డిసెంబర్‌లో కేసు దాఖలు చేసింది. అయితే, ఇమ్రాన్, బుష్రాపై మాత్రమే ప్రాసిక్యూషన నడిచింది. స్థిరాస్తి వ్యాపారి సహా ఇతర నిందితులు అందరూ పాకిస్తాన్ వెలుపల ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్‌పై ఇప్పటి వరకు 200 పైచిలుకు కేసులు ఉన్నాయి. ఇమ్రాన్ 2023 ఆగస్టు నుంచి జైలు జీవితం గడుపుతున్నారు.

నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని జయప్రదం చేయండి

- కేతినేని హరీష్ రావు

ఖమ్మం, జనవరి 17 (నేటినిజం ప్రతినిధి) : శనివారం విశ్వవిఖ్యాత

నట సార్వభౌమ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 9గంటలకు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుంది. తదనంతరము సుమారు రెండు మూడు వేల మందిరికి అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున ఉంటుందని ఈ సందర్భంగా కేతినేని హరీష్ తెలియజేసినారు. కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నందమూరి అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కూచిపూడి జై, మల్లంపాటి రాము,కాంపటి విజయ్, చింతనిప్పు నాగేశ్వరరావు, తదితరులున్నారు.

ఆగి ఉన్న బస్సును ఢీకొట్టిన మినీ వ్యాన్.. 9 మంది మృతి

ముంబై, జనవరి 17:ఆగి ఉన్న బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఆ వాహనంలోని 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. (ఎతినితిలజిని తీజీఎబ తినిబినీ ఎబీబ) మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో పూణే-నాసిక్ హైవేపై నారాయణగావ్ వైపు వెళ్తున్న మినీ వ్యాన్‌ను టెంపో ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్ అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఖాళీ బస్సును అది బలంగా ఢీకొట్టింది.కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మినీ వ్యాన్‌లో ప్రయాణించిన 9 మంది ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలిపారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు

స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులేవి?

-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కాలనీల అభివృద్ధికి నిధులు అందజేస్తా..

-ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఈటల, చామకూర

హైదరాబాద్, జనవరి 17:గ్రామాలు, మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పైస ఇవ్వలేదని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో రూ.కోటి 43 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న పట్టణ పాథమిక ఆరోగ్య కేంద్రానికి గురువారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలసి ఎంపీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, ఏడాది పాలన పూరైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల అభివృద్ధికి నిధులు మంజూరు చేయ లేదని, దాంతో గ్రామాలు, పట్టణాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం వైద్య, విద్య, వ్యవసాయం, పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు.సంక్షేమ, అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం కోట్ల రూపాయిలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ, గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయిలు కేటాయించిందని, నిధులు లేక అభివృద్ధి పనులు జరగడం లేదని, మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలు (మంచినీరు, డ్రైనేజ్, రోడ్లు నిర్మించాలని) పరిష్కరించాలని పలు కాలనీల ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ భాస్కర్ రెడ్డి, డీఈ రఘు, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, లక్ష్మి వేణు, సరిత రమేశ్, కళావతి, కో-అప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, నాయకులు గూడూరు అంజన్న, సాయినాథ్ గౌడ్, శ్రీనివాస్, జగన్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంజయ్య గౌడ్, పెంటయ్య గౌడ్, నర్సింహ గౌడ్, పరమేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

సంజయ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, జనవరి 17 (నేటినిజం ప్రతినిధి) : శుక్రవారం పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలం, రాజీవ్ గృహకల్పకు చెందిన సంజయ్ కుటుంబాన్ని పరామర్శించిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లా రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంజయ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి తమ వంతుగా 10వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి మనోధైర్యం నింపి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. సంజయ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్, ఖమ్మం రూరల్ మండల నాయకులు బానోత్ హరి నాయక్, శేష్ రెడ్డి, రాజీవ్ గృహకల్ప నాయకులు నగేష్, గోరేమియా, శ్రీను, చంద్రశేఖర్, మహేష్, రవి, నరేష్, గణేష్, నత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తాం:ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు . ప్రజల దృష్టిని మళ్లించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎత్తుగడలు వేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పోరాటం చేయడంతోనే కాంగ్రెస్ రైతుభరోసా ఇచ్చిందని చెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చురకలంటించారు. అందుకే బిఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడుతోందని స్పష్టం చేసారు.

కల్లు సీసాలో కట్ల పాము ప్రత్యక్షం.. షాకైన బాధితుడు

నాగర్‌కర్నూల్, జనవరి 17: పొద్దంతా కాయకష్టం చేసే కూలీలు.. సాయంత్రానికి కల్లు తాగేందుకు కల్లు దుకాణానికి వెళ్తుంటారు. అక్కడ ఓ సీసా కల్లు తాగి.. ఇంటికి వెళ్లిపోతారు. అయితే అలా కల్లు తాగేందుకు కల్లు దుకాణానికి వెళ్లిన ఓ వ్యక్తికి ఊహించని ఘటన ఎదురైంది. తాను తీసుకున్న కల్లు సీసాను తాగేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఆ సీసాలో కట్ల పాము ప్రత్యక్షమైంది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆ వ్యక్తి తాగిన రెండు బుక్కల కల్లును నోట్లో నుంచి బయటకు ఉమ్మేశాడు. అతనికి ప్రాణాపాయం కూడా తప్పింది. గుటగుట కల్లు తాగి ఉంటే అతను ప్రాణాలు కోల్పోయేవాడు. ఈ ఘటనతో ఆగ్రహం చెందిన స్థానికులు కల్లు దుకాణంపై దాడి చేశారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో గురువారం రాత్రి వెలుగు చూసింది.అయితే స్థానికులు ఆగ్రహానికి గురైన తర్వాత కూడా ఆ కల్లు దుకాణం యజమాని నిర్లక్ష్యం వహించాడు. జనాలకు కల్లు విక్రయిస్తూ.. బాధితుల మాటలను వినిపించుకోలేదు. తమ ప్రాణాలతో చెలగాటమాడటం సరికాదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లు నింపే క్రమంలో పరిశుభ్రత పాటించాలని స్థానికులు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

ఎలాన్ మస్క్‌కు ఎదురుదెబ్బ.. పేలిన స్టార్‌షిప్ రాకెట్..

వాషింగ్టన్, జనవరి 17: టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అంతరిక్ష రంగంలో క్రమంగా పురోగతి సాధిస్తున్న ఆయనకు చెందిన స్పేస్‌ఎక్స్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పునర్వినియోగ భారీ రాకెట్ స్టార్‌షిప్ విఫలమైంది. టెక్సాస్‌లోని బొకాచికా వేదికగా గురువారం సాయంత్రం 4.37 గంటలకు (భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 4 గంటలకు) ఈ రాకెట్‌ను ప్రయోగించారు. అయితే, కరేబియన్ మీదుగా భూవాతావరణంలోకి ప్రవేశించినప్పుడు సాంకేతిక లోపం తలెత్తడంతో అది పేలిపోయింది. దీంతో దాని శకలాలు కరేబియన్ సముంద్రంలో పడిపోయాయి. పెద్దఎత్తున నిప్పులు చిమ్ముతూ అవి పేలిపోయాయి. బూస్టర్ మాత్రం క్షేమంగా లాంచ్ ప్యాడ్‌కి తిరిగి చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

రాకెట్ పేలిపోవడంపై స్పేస్ ఎక్స్ స్పందించింది. ప్రయోగం విఫలమవడానికి సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని సేకరిస్తున్నామని వెల్లడించింది. ప్రయోగం విఫలమైనప్పటికీ ఇది స్టార్‌షిప్ విశ్వసనీయతను పెంచిందని పేర్కొంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఇదిలాఉంటే.. ప్రయోగ కేంద్రం నుంచి దూసుకెళ్లిన ఎనిమిది నిమిషాల తరువాత స్టార్ షిప్ రాకెట్‌తో తాము కమ్యూనికేషన్ కోల్పోయామని స్పేస్ ఎక్స్ కమ్యూనికేషన్స్ మేనేజర్ డాన్ హుట్ వెల్లడించారు. కాగా, 232 అడుగుల భారీ రాకెట్ అయిన స్టార్‌షిప్‌లో మొత్తం 33 రాప్టర్ ఇంజిన్లు వాడారు. కాగా, ఈ వీడియోలను ఎలాన్ మస్క్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. విజయవంతం కాకపోయిన.. వినోదం మాత్రం గ్యారెంటీ అంటూ అందులో రాసుకొచ్చారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు : అదనపు కలెక్టర్ మోతిలాల్

ఆదిలాబాద్, జనవరి 17:అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు.

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొనకల్ రెవెన్యూ శివారులోని వ్యవసాయ పంటలు సాగు చేయని భూములను క్షేత్రస్థాయిలో అధికారులతో ఉమ్మడిగా ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలతో లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం నాలుగు పథకాల గురించి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తుందని, అందులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని ఆయన చెప్పారు. సర్వేలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలిపారు.

ఆయన వెంట స్థానిక తహసిల్దార్ రాజమనోహర్ రెడ్డి, స్థానిక డిప్యూటీ తాహసిల్దార్ రామ్మోహన్,ఎమ్మార్వో గంగరాజు, స్థానిక ఏ ఈ ఓ మల్యాల త్రిసంధ్య, తదితరులున్నారు.

పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ కడారు విజయభాస్కర రెడ్డి

ఖమ్మం, జనవరి 17 (నేటినిజం ప్రతినిధి) : ఖమ్మం జిల్లాలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతగా నిలుస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కడారు విజయభాస్కరరెడ్డి అన్నారు.

శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్మికశాఖ కార్యాలయంలో భిఫార్మసీ చదువుతున్న నిరుపేద విద్యార్థిని ఈడబోయిన ఇందు కు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవై వేల రూపాయల చెక్కు జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ పరిశపుల్లయ్యతో కలసి కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కరరెడ్డి అందజేశారు. ఖమ్మం నగరంలోని పాండురంగాపురం ప్రాంతానికి చెందిన ఈడబోయిన వెంకన్న, అంజమ్మ రోజు కూలీతో జీవిస్తుండగా, చిన్న కుమార్తె అయిన ఇందు ఖమ్మంలోని ప్రైవేట్ కళాశాలలో భీఫార్మసీ చదివించటానికి ఆర్థికంగా సతమతమౌతున్నారు. ఈ విషయాన్ని ప్రాంతానికి చెందిన పెన్షనర్ స్వర్గం పుల్లయ్య విద్యార్థిని ఇందుకు ఆర్థిక చేయూత అందించమని చేసిన అభ్యర్థన మేరకు చేయూత అందించినట్లు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నతవిద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణతో పూర్తిచేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలని విజయభాస్కర రెడ్డి కోరారు.

కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గారపు మధు, గొండేల మురళీకృష్ణ, పెన్షనర్లు పుల్లయ్య, రామకృష్ణారావు, విద్యార్థిని తల్లి ఈడబోయిన అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలపై దాడులు అర్థ రహితం

-బిఆర్ఎస్ నాయకుడు చెల్మెడ లక్ష్మీనరసింహారావు

రాజన్న సిరిసిల్ల, జనవరి 17:(నేటినిజం ప్రతినిధి): రాజన్న

సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలపై దాడులు చేయడాన్నిబీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు తీవ్రంగా ఖండించారు. వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని, డిఎంహెచ్వో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నేతలపై ఎందుకు అధికారులచే, పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. డిఎంహెచ్ఓను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అవగాహన లేకుండా జిల్లా వైద్యాధికారి ప్రవర్తిస్తున్నారని, విధులు నిర్వర్తించాలని లేకుంటే రాజీనామా చేయాలని, లేదా లీవ్ లో వెళ్ళిపోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆర్ఎంపీల విషయం ఉందని దానిని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మర్చిపోవద్దన్నారు. బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తే చట్ట ప్రకారంగా వెళ్తామని అన్నారు.

ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, సిరిగిరి చందు, కొండ కనకయ్య, నరాల శేఖర్, నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రేమ్ చారి, సుంకపాక రాజు, సంధ్యరాణి, సందీప్, రాకేష్, సాయి, ఉమర్, రఫీక్ , అసద్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, నాయకులు డప్పుల అశోక్, ప్రభాకర్ రావు, మంతెన సంతోష్, ప్యాక్స్ ఛైర్మెన్ రామ్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబంలోని ఆరుగురిని హత్య చేసిన జంటకు మరణ శిక్ష

లక్నో, జనవరి 17: భార్యాభర్తలు కలిసి కుటుంబంలోని ఆరుగురు సభ్యులను హత్య చేశారు. ఐదేళ్ల కిందట జరిగిన ఈ కేసుపై కోర్టు విచారణ జరిపింది. ఆ జంటను దోషులుగా నిర్ధారించడంతోపాటు వారికి మరణ శిక్ష విధించింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది.

2020లో అజయ్ సింగ్ తన భార్య రూపా సింగ్‌తో కలిసి దారుణానికి పాల్పడ్డాడు. తండ్రి అమర్ సింగ్, తల్లి రామ్ దులారి, సోదరుడు అరుణ్ సింగ్, వదిన రామ్ నఖి, వారి పిల్లలైన సౌరభ్, సారికలను కాల్చి చంపారు.

కాగా, అజయ్ సింగ్ సోదరి దుర్గావతి అలియాస్ గుడ్డీ సింగ్, లక్నోలోని బంత్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

సోదరుడు అజయ్ సింగ్ తమ తండ్రి నుంచి డబ్బులు డిమాండ్ చేసేవాడని తెలిపింది. భూమిని అమ్మిన డబ్బు మొత్తం అన్నా, వదినలకు తండ్రి ఇస్తాడేమోనని ఆందోళన చెందేవాడని చెప్పింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, అన్నావదినలు, వారి పిల్లలను హత్య చేశారని ఆరోపించింది. అజయ్ సింగ్, అతడి భార్య రూపా సింగ్, వారి మైనర్ కుమారుడు కలిసి దీనికి కుట్రపన్నినట్లు ఫిర్యాదులో పేర్కొంది.

మరోవైపు కుటుంబంలోని ఆరుగురు వ్యక్తుల హత్యలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులైన అజయ్ సింగ్, అతడి భార్య రూపా సింగ్‌ను అరెస్ట్ చేశారు. ఎనిమిది మంది సాక్షులను ప్రాసిక్యూషన్ విచారించింది. 31 డాక్యుమెంటరీ ఆధారాలను కోర్టుకు సమర్పించింది. దీంతో గత ఏడాది డిసెంబర్ 16న భార్యాభర్తలైన అజయ్ సింగ్, అతడి భార్య రూపా సింగ్‌ను దోషులుగా లక్నో కోర్టు నిర్ధారించింది. శుక్రవారం శిక్షలు ఖరారు చేసిన కోర్టు ఆ జంటకు మరణ శిక్ష విధించింది.

ప్రభుత్వ విప్ ఆదితో ఆల్ ఫోర్స్ చైర్మన్ భేటీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 17:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను శుక్రవారం కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.

నెల్లూరు జిల్లా బండారీశ్వరమ్మ బిసి భవన్ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆర్. క్రిష్ణయ్య

హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జాతీయ బిసి సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా బండారీశ్వరమ్మ బిసి భవన్ 2025 క్యాలెండర్ ను రాజ్యసభ సబ్యులు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతియ అధ్యక్షులు ఆర్. క్రిష్ణయ్య విద్యానగర్ లోని బిసి భవన్ లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో నెల్లూరు జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నమాది శ్రీనివాస్ యాదవ్,రంగ స్వామి యాదవ్,రాజగోపాల్,బుదాటి బాలాజీ,ఏత్తప లలితా రాం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయతకు ప్రతీక "కిన్నెర కుటుంబం"

- గొప్పగా కిన్నెర కుటుంబాల ఆత్మీయ కలయిక
-నాలుగు తరాలు ఒకేచోట కలిసిన వేళ
- కిన్నెర ఉద్యోగులు, మేధావులకు ఘన సన్మానం
-ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 2000 మంది హాజరు

ఖమ్మం, జనవరి 17 (నేటినిజం ప్రతినిధి) : ఆత్మీయతకు ప్రతీక "కిన్నెర కుటుంబం". 2వేల మందితో కిన్నెర కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం ఖమ్మంలో ఘనంగా జరిగింది.

ఖమ్మం నగరంలోని సూర్యదేవర ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కిన్నెర కుటుంబాలు నాలుగు తరాల వారు సుమారుగా 2000 మందితో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిన్నెర కుటుంబ ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షులు కిన్నెర ప్రసాద్, ఉపాధ్యక్షులు కిన్నెర కుటుంబరావు, గౌరవ సలహాదారులు ఏఎస్ఐ కిన్నెర వెంకటేశ్వర్లు, కండక్టర్ కిన్నెర ఆనంద్, వెటర్నరీ డాక్టర్ కిన్నెర వెంకటేశ్వరరావులతో పాటు కిన్నెర కుటుంబ సభ్యులు కిన్నెర కుటుంబ పేరుతో ఉన్న వారందరినీ ఒక వేదిక మీదికి తీసుకురావడానికి వారి కృషి ఎంతో అభినందనీయం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కిన్నెర కుటుంబాలలో విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక పరమైన విధానాలలో ఐకమత్యంతో ముందుకు సాగాలని, అందరూ సహకరించాలని కోరారు. కిన్నెర కుటుంబాలలోని ఉద్యోగులు, డాక్టర్లు, విద్యలో రాణిస్తున్న విద్యార్థులు,ముందుతరాల వృద్ధులను ఘనంగా ఆత్మీయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కొణిజర్ల కిన్నెర కుటుంబాల వారు కోలాట నృత్యాలతో అలరించారు. అలాగే గాయకులు వారి పాటలతో అందరిని మైమరిపించారు. కిన్నెర కుటుంబ సభ్యులు ఒకేచోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. నాలుగు తరాల వారు ఒకే ఇంటి పేరుతో ఉన్న కిన్నెర ఆత్మీయ సమ్మేళనాన్ని ఏకాభిప్రాయంతో మంచి కార్యక్రమని అభినందించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కర్ర సామూతో అలరించారు. కిన్నెర ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన సభ్యులను ప్రతి ఒక్కరూ అభినందించారు. కళాకారులు పమ్మి రవి బృందం, ఓం బొమ్మెర ముత్యం, పాగి వెంకన్న, గోవింద గురవయ్య, పి. వీరబాబులు వారి పాటలతో ఎంతో అలరింపజేశారు. ముఖ్య అతిథులుగా కిన్నెర కుటుంబానికి చెందిన అల్లుళ్ళు బొమ్మెర రామ్మూర్తి, కొత్తపల్లి గురు ప్రసాద్ లు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర ఆత్మీయ సమ్మేళనం కమిటి సభ్యులు కుటుంబరావు, నాగేశ్వరరావు, రాము, ఆర్డీనీ ఆనందరావు, రమేష్, శ్రీనివాసరావు, ఏనుకూరు కుటుంబ సభ్యులు కిన్నెర రాములు, రాంబాబు, పాపారావు, మహిళా ప్రతినిధులు కరుణ, విజయ, ఝాన్సీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో త్వరలోనే ఉప ఎన్నిక.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 17: చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలో ఉప ఎన్నిక రాబోతోంది. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది.. రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా.. ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా.. ఏం అభివృద్ధి అయింది.. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవేళ్లలోనే కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హింసించినందుకు.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి.. మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో.. అందరికీ రైతుభరోసా జమ చేయ్.. లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డలు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం.. ఎన్ని కేసులు పెట్టినా.. జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

కాల్వ అటవీ ప్రాంతంలో భార్యాభర్తల ఆత్మహత్య

ఆదిలాబాద్, జనవరి 17: దిల్వార్‌పూర్ మండల పరిధిలోని కాల్వ అటవీ ప్రాంతంలో ఇద్దరు భార్యాభర్తలు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన ప్రజలను కలచివేసింది. కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సమీపంలోని అటవీ ప్రాంతంలో రంగాపూర్ మండలం చించోలివి గ్రామానికి చెందిన భార్యాభర్తలు మృతి చెందారు.

మృతురాలు గత రెండు రోజుల క్రతం ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చించాడు గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి, అనసూయ దంపతులుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి నుండి మహిళల అండర్ 19 టీ20 ప్రపంచ కప్ !

హైదరాబాద్, జనవరి 17:మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ 2025 కు రేపు తెర లేవనుంది. జనవరి 18న ప్రారంభం కానున్న ఈ టోర్నీకి మలేషియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇదిలా ఉండగా, ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటాయి. ఈ టోర్నీలో సెమీఫైనల్ జనవరి 31న, ఫైనల్ ఫిబ్రవరి 2న జరుగుతాయి.

యంగ్ ఇండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ప్రారంభ సీజన్ (2023), తర్వాతి సీజన్ (2024)లో గెలిచి టైటిల్ ను ముద్దాడిన యువభారత్? మరొసారి ప్రపంచ వేదికపై తమ ఆధిపత్యాన్ని చాటేందుకు సిద్ధమైంది. ఇదిలా ఉండగా, 2025 మహిళల అండర్-19 ప్రపంచకప్‌లో భారత జట్టుకు నికి ప్రసాద్ కెప్టెన్సీని నిర్వహిస్తుంది.

కాగా, నికి ప్రసాద్ నేతృత్వంలోని భారత జట్టు జ-19 మహిళల ఆసియా కప్ 2024 ప్రారంభ ఎడిషన్‌లో ఛాంపియన్‌గా నిలిచింది. డిసెంబర్ 22న జరిగిన ఫైనల్‌లో, బంగ్లాదేశ్‌ను 41 పరుగుల తేడాతో ఓడించి తొలి అండర్-19 మహిళల ఆసియా కప్‌ను గెలుచుకున్నారు.

రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో మ్యాచ్‌లు

ఈ టోర్నీలో పాల్గొనే 16 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ సిక్స్ దశకు చేరుకుంటాయి. సూపర్ సిక్స్‌కు చేరుకున్న జట్లను రెండు గ్రూపులుగా విభజించి? ఒక్కో జట్టు రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. ఇక్కడ రెండు గ్రూపుల్లోని పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. సెమీస్‌కు చేరుకున్న నాలుగు జట్లు సెమీ-ఫైనల్ 1, సెమీ-ఫైనల్ 2లో పోటీపడతాయి. ఇక్కడ విజేతలు ఫైనల్‌లో పోటీపడతారు.

భారత జట్టు..

నికి ప్రసాద్ (కెప్టెన్), సానికా చాల్కే (వైస్ కెప్టెన్), జి త్రిష, కమలిని జి (వికెట్ కీపర్), భావికా అహిరే (వికెట్ కీపర్), ఈశ్వరి అవసరే, మిథిలా వినోద్, జోషిత విజె, సోనమ్ యాదవ్, పరుణికా సిసోడియా, కేసరి దృతి, ఆయుషి శుక్లా, ఆనందిత కిషోర్, ఓఆ షబ్నం, వైష్ణవి. స్టాండ్‌బై ప్లేయర్‌లు: సంధన ఎస్, ఇరా జె, అనాది.

గ్రూప్ ఎ: భారత్, మలేషియా, శ్రీలంక, వెస్టిండీస్;

గ్రూప్ బి: ఇంగ్లాండ్, ఐర్లాండ్, పాకిస్థాన్, యునైటెడ్ స్టేట్స్;

గ్రూప్ సి: న్యూజిలాండ్, నైజీరియా, సమోవా, దక్షిణాఫ్రికా;

గ్రూప్ డి: ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, నేపాల్, స్కాట్లాండ్.

డయేరియాతో వచ్చే డీహైడ్రేషన్ కు'డబ్ల్యూహెచ్ఓ ఓఆర్ఎస్' తో ఉపశమనం



హైదరాబాద్, జనవరి 17:డయేరియా కారణంగా కలిగే డీహైడ్రేషన్కు 'డబ్ల్యూహెచ్ఓ ఓఆర్ఎస్'తో ఉపశమనం లభిస్తుందని కెన్‌వ్యూ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఆనందని తెలిపారు. డయేరియా రోగుల్లో డీహైడ్రేషన్ తరిమి కొట్టడమే లక్ష్యంగా 'డబ్ల్యూహెచ్ఓ ఓఆర్ఎస్' విడుదల చేశామన్నారు.

ఇది శాస్త్రీయ ఆధారాలతో, నిపుణుల సిఫార్సులతో తయారు చేశామన్నారు. ఈ కొత్త ఉత్పత్తి యాపిల్, ఆరెంజ్ రుచులలో లభ్యమవుతుందని పేర్కొన్నారు. ఇది భారతదేశంలో నెంబర్ వన్ రెడీ-టు-డ్రింక్ ఎలక్ట్రోలైట్ డ్రింక్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిందన్నారు. శాస్త్రీయంగా తయారైన ఫార్ములాతో ఇరవై సంవత్సరాలుగా రెడీ-టు-డ్రింక్ ఎలక్ట్రోలైట్ కేటగిరీని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఇదివరకు నాన్ డయేరియల్ రికవరీకి ఉపయోగపడే ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్, ఎనర్జీ శ్రేణి హైడ్రేషన్ ఫార్మూలేషన్ అందించామని తెలిపారు. ఈ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ డయేరియా వల్ల కలిగే డీహైడ్రేషన్ కోసం ఓఆర్ఎస్ ను విడుదల చేశామన్నారు. డయేరియా అంతర్జాతీయ ఆరోగ్య సమస్యగా ఉందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ప్రతి సంవత్సరం సుమారు 1.7 బిలియన్ డయేరియల్ కేసులు పిల్లల్లో నమోదవుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో డయేరియా అనేది ఐదేళ్ల లోపు పిల్లల్లో మరణానికి మూడో ప్రధాన కారణంగా ఉందన్నారు. డయేరియాకు చికిత్సలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన ఔరల్ రిహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) ప్రామాణికంగా ఉన్నప్పటికీ దీని వినియోగం తక్కువగా ఉందని తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 (2019-21) ప్రకారం.. ఐదేళ్ల లోపు పిల్లల్లో ఓఆర్ఎస్ కవరేజ్ 60.6 శాతం మాత్రమే ఉందన్నారు. డయేరియా నివారణకు ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ సొల్యూషన్ మెరుగైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. రీహైడ్రేషన్ ద్వారా డయేరియాను ఎదుర్కొనడానికి సహాయపడుతుందని తెలిపారు. ఇది వినియోగం ద్వారా డయ్యారియాతో మరణాల 93 శాతం వరకు నివారించవచ్చన్నారు. తగ్గిన అస్మోలారిటీ ఓఆర్ఎస్ సొల్యూషన్లు అనియంత్రిత ఐవీ థెరపీని 33 శాతం వరకు తగ్గించగలవన్నారు. కెన్‌వ్యూ అధ్యయనం ప్రకారం.. 'భారతీయ వినియోగదారులలో ఓఆర్ఎస్ తయారీ విధానంలో వ్యత్యాసం కారణంగా అస్మోలారిటీ వైవిధ్యం' (జర్నల్ ఆఫ్ అప్లైడ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ పత్రికలో ప్రచురితమైంది) ఓఆర్ఎస్ తయారీలో సరిగ్గా నీటి పరిమాణం కొలవడంలో పొరపాట్ల కారణంగా ఏర్పడే అస్మోలారిటీ మార్పులను, రుచి ఆధారిత అంశాలను వివరించిందన్నారు.

పసుపు బోర్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి..

-కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన ఎంపీ ధర్మపురి

నిజామాబాద్,జనవరి 17: ఇటీవల నిజామాబాద్ జిల్లాకు కేటాయించిన జాతీయ పసుపు బోర్డుకు ఫిబ్రవరి 1న జరిగే కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.

ఎంపీ ధర్మపురి అరవింద్ శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయంలో మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన పరిణామాలను వివరించారు. పసుపు రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జాతీయ పసుపు బోర్డును ప్రారంభించడం పట్ల పసుపు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పసుపు రైతుల తరపున కేంద్ర మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కిన్నెర ఆర్ట్ థియేటర్స్
ఆహ్వానం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు
డా॥ కె.వి. రమణ, ఐఎఎస్(ర) గారి 73వ జన్మదిన సందర్భంగా
హరికథా మహోత్సవాలు
2025 ఫిబ్రవరి, 1 నుండి 7వ తేదీ వరకు, ప్రతి రోజు సా॥ 6 గంటలకు
శ్రీ శృంగేరి శంకర మఠం, నల్లకుంట, హైదరాబాద్
ప్రారంభోత్సవం
01-02-2025 శనివారం : శ్రీమతి ముప్పవాటి అరుణాదేవి (హైదరాబాద్) భాగవతారిణి గారిచే 'సప్తశిలాల' హరికథాగానం
02-02-2025 ఆదివారం : శ్రీ పాల రామాంజనేయులు (శ్రీకాకుళం) భాగవతార్ గారిచే 'సుందరకాండ' హరికథాగానం
03-02-2025 సోమవారం : శ్రీయడవల్లి రమణయ్య (ప్రొద్దుటూరు) భాగవతార్ గారిచే 'భక్త మార్కండేయ' హరికథాగానం
04-02-2025 మంగళవారం : డా॥ వై.వేంకటేశ్వర్లు (తిరుపతి) భాగవతార్ గారిచే 'శ్రీనివాస కళ్యాణం' హరికథాగానం
05-02-2025 బుధవారం : శ్రీ గద్వాల కాశీవిశ్వనాథ్ (జోగులాంబ, గద్వాల్ జిల్లా) భాగవతార్ గారిచే 'పార్వతి కళ్యాణం' హరికథాగానం
06-02-2025 గురువారం : శ్రీ అనగాని నరసింహ (పరంగల్) భాగవతార్ గారిచే 'రుక్మిణీ కళ్యాణం' హరికథాగానం
07-02-2025 శుక్రవారం : శ్రీ బుర్రా పద్మనాభ శర్మ (విజయవాడ) భాగవతార్ గారిచే 'భక్త పోతన' హరికథాగానం
వాద్య సహకారం:
వయోలిన్ : శ్రీ ధూళిపాళ శ్రీనివాస శాస్త్రి - మృదంగం : శ్రీ రాయప్రోలు సుధాకర్
డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐపిఎస్. (ర), అధ్యక్షులు మద్దాళి రఘురామ్, కార్యదర్శి

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.